

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 28 జనవరి 2025 12 పేజీలు




# ప్రకృతి రమణీయం.. అధ్యాత్మిక శోభితం..



- కోరిన కోరికలు తీర్చే భీముని మల్లారెడ్డిపేట అంజన్న..
- కాకతీయుల అపురూప రాతి కట్టడం
- శ్రీ వీరాంజనేయ స్వామి క్షేత్రం
- 9 అడుగుల ఏకశిలా విగ్రహం...
- వైభవంగా మాండవ్య నది తీరాన మాఘ అమావాస్య జాతర..

2లో..

**సూర్య గంభీరావుపేట**

అద్దంలా మెరిసే బండలు చుట్టూ గుట్టలు పచ్చని పొలాలు పారే జలపాతం ప్రశాంతమైన వాతావరణం ఈ ప్రాంతమంతా ప్రకృతి రమణీయం ఆధ్యాత్మిక శోభితం కు పెట్టింది పేరు. కాకతీయుల కళ వైభవాన్ని చాటే రెండంతస్తుల అపురూప రాతి కట్టడం.

# మేయర్‌పై అవిశ్వాసం

## - అవిశ్వాసానికి సంబంధించిన దరఖాస్తును కలెక్టరుకు అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ బల్దియా కేంద్రంగా రోజుకో హైడ్రామా చోటు చేసుకుంటున్నాయి.. మేయర్ సునీల్ రావు రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే. అయితే సునీల్ రావుపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ. కార్పొరేటర్లందరితో అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన 31 మందితో దరఖాస్తుపై సంతకాలు చేయించి సోమవారం కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి అవిశ్వాసానికి సంబంధించిన దరఖాస్తును అందిం చారు. ఇదిలా ఉంటే పార్టీని వీడిన మేయర్ సునీల్ రావు, ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్న (మిగతా 2లో)



### ఇంటర్ పరీక్షల నిర్వహణకు

# తగిన ఏర్పాట్లు చేయాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - మార్చి 5 వ తేదీ నుంచి పరీక్షలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల (మిగతా 2లో)



### ప్రజావాణి ఆర్జీలను

# ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## - ప్రజావాణి ఫిర్యాదులు 43
## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను (మిగతా 2లో)



# నాల టాంపరింగ్ !

## - 6 గుంటల భూమి ఇద్దరికి రిజిస్ట్రేషన్
## - సబ్ రిజిష్టర్ ముందే డాక్యుమెంట్ రైటర్‌పై దాడి

**సూర్య-పెద్దపల్లి రూరల్**




నాల టాంపరింగ్ చేసి ఇద్దరికి రిజిస్ట్రేషన్....సబ్ రిజిష్టర్ ముందే డాక్యుమెంట్ రైటర్ పై పెద్దపల్లి కి చెందిన వారు శనివారం పెద్దపల్లి సబ్ రిజిష్టర్ కార్యాలయంలో దాడి చేయగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాఘవపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 1116 లో 6 గుంటల భూమి గతంలో ఒకరి పేరు మీద రిజిస్ట్రేషన్ జరిగింది. తర్వాత అక్టోబర్ 26 మళ్ళీ డాక్యుమెంటు తయారుచేసి అక్టోబర్ 28 న రిజిస్ట్రేషన్ కోసం దస్తవేజుల ను సబ్ రిజిస్ట్రార్ ముందు ఉంచారు. మళ్ళీ మూడు నెలల తర్వాత జనవరి 20 న రిజిస్ట్రేషన్ నం .158/2025 అయింది. ఈ మూడు నెలల్లో ఎం జరిగింది. అప్పుడు పెండింగ్ పెట్టి ఇప్పుడు ఎలా జరిగింది. అంటే నాల టాం పరింగ్ జరిగిందా? లేదా సేటిల్మెంట్ అయ్యిందా? డబ్బులకు ఏ పని అయిన అవుతుందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై డాక్యుమెంట్ రైటర్ దస్తగిరిని వివరాలు అడుగగా దస్తవేజు తయారు చేసి సబ్ రిజిస్టర్ ముందు ఉంచితే ఈ సర్వే నంబర్ పై విచారణ చేసి రిజిస్ట్రేషన్ చేసే బాధ్యత సబ్ రిజిష్టర్‌దే కదా.. ఆ కారణంగా వారు నాపై దాడి చేశారని వాపోయారు. సబ్ రిజిస్టార్ అశోక్‌ను (మిగతా 2లో)



# ప్రకృతి రమణీయం.. ఆధ్యాత్మిక శోభితం...

**సూర్య గంభీరావుపేట**

చారిత్రాత్మక ప్రాధాన్యాన్ని సొంతం చేసుకున్న దేవాలయం ఇది. ఇక ప్రత్యేక విశేషం ఏమిటంటే రాముని ఆంజనేయుని గుళ్ళు అభిముఖంగా ఉండడమే కాకుండా ఆ అనుమంతుని కంటి కాంతి కిరణాలు రాముని పాదాల్ని ఎల్లవేళలా సృశిం చేలా చేసిన ఆ తీరు మహాద్భుతం. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా పూజలందుకుంటున్నాడు. భక్తులకు స్వామి 9 అడుగుల ఏకశిల విగ్రహంలో అంజన్న దర్శనమిస్తాడు.

**- స్థల పురాణం.**

శ్రీ సీతారాములు ఆలయంతో పాటు వెంకటేశ్వర స్వామి శివ ఆలయాలు కూడా ఉన్నాయి. పూర్వం ఈ మూడు ఆలయాలను భక్తులు దర్శించుకుని రోజు పూజలు చేసేవారు. దేవుళ్లకు ఎంతో ప్రీతితో పలు రకాల నైవేద్యాలు తీసుకెళ్లేవారు. కానీ అక్కడ ఒక రాగి చెట్టు మీది ఉన్న బ్రహ్మ రాక్షసి ఆ ప్రసాదాలను స్వామికి సమర్పించకుండా ఆటంకాలు కలిగిస్తుండడంతో వారు ఎంతో ఆందోళనకు గురై.. ఒకరోజు రాత్రి రాముని ఆలయంలో నిద్రించారు. ఆ రాత్రి వారికి ఆంజనేయ స్వామి కలలో ప్రత్యక్షమై తాను సమీప గ్రామంలో ఉన్నానని తనను ఇక్కడకు తీసుకువచ్చి ప్రతిష్టించాలని చెప్పడంతో ఆ గ్రామస్తులంతా ఎడ్లబండ్లతో ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ తవ్వకాలు జరిపారు. సుందరాకారంలో 9 అడుగుల ఏకశిల వీరాంజనేయ స్వామి విగ్రహం బయటపడింది. స్వామివారు కలలో చెప్పిన విధంగా కంటి ముందు సాక్షాత్కరించడంతో గ్రామస్తుల ఆనందానికి అంతులేదు. గ్రామ శివారులోకి విగ్రహం చేరుకోవడంతో రావి చెట్టుపై ఉన్న బ్రహ్మ రాక్షసి మంటల్లో కాలిపోయిందట. బ్రహ్మ రాక్షసిని హతం చేసిన వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని రాములోరి పాదాల ముందు ప్రతిష్టించారు.



**- ఎప్పటికీ ఎండిపోని గుండం.**

ఆలయం గుట్టపై ఉండటం వల్ల ఎగువ నుంచి వచ్చే నది రెండుగా చీలిపోయి ఆలయం ఎదుట మళ్లీ కలిసిపోతుంది. ఇరువైపులా ఉండే రెండు నదుల్లో నీరు ప్రవేశిస్తే ఆలయం ఉన్న ప్రదేశం దీపకల్పంలో కనిపిస్తుంది. మాండవ్య ముని తపస్సు చేయడం వల్ల ఈ నదికి మాండవ్య నది అని పేరు వచ్చింది. కాలక్రమేన మానేరు నదిగా మారిపోయింది. ఆలయంలోకి ఎటు నుండి వచ్చిన కాలు తడవాల్సిందే. ఆలయ ఆవరణలో ఉన్న గుండం ఎప్పటికీ ఎండిపోదు. కరువు వచ్చిన వర్షాలు కురవకపోయినా గుండంలో నీరు ఎండిపోదు. అందుచేత ఈ గుండంలోని జలాలను ఎంతో పవిత్రమైనవిగా భక్తులు భావిస్తారు. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున పెద్ద ఎత్తున జాతర సాగుతుంది. ఈ సంవత్సరం మాఘ అమావాస్య జాతర జరుగుతుంది. ఈ జాతరకు కామారెడ్డి సిద్దిపేట సిరిసిల్ల మెదక్ వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. అదేవిధంగా శ్రీరామనవమి హనుమాన్ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు.

**భక్తుల కోరికలు తీర్చే పుణ్యక్షేత్రం...**



రావి చెట్టుకింద ఉన్న ఒక బండమీద కూర్చున్నా ,దాని తాకినా భక్తులకు శ్రీ వీరాంజనేయ స్వామి స్వయం గా మనసులో దర్శనమిచ్చి కోరిన కోర్కె తీరుస్తాడనే నమ్మకం .భక్తుల కోరికలు తీర్చే పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నది.

**- కమలాకర్ శర్మ, ఆలయ పూజారి.**

**ఘనంగా మాగమాస్య జాతర ఏర్పాట్లు**



ప్రతి సంవత్సరం మాఘమావస్య జాతర అత్యంత వైభోపేతంగా నిర్వహించబడుతుంది. జాతరకు ఉమ్మడి నిజాంబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నాం.

**- బిచ్చల మణిదీప్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్.**

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జనరల్ అలాగే వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు వచ్చే నెల 03-02-2025 నుంచి 22-02-2025 వరకు ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 02.00 గంటల నుంచి 05.00 గంటల వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు మార్చి 05-03-2025 నుంచి 25-03-2025 వరకు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఫస్టియర్ విద్యార్థులు 5.065, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4,245 మొత్తం 9,310 మంది పరీక్షలకు హాజరుకానున్నారని కలెక్టర్ వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో మొత్తం 16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్దులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రం వద్ద ఏ.ఎన్.ఎం స్థాయిలో వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేసెందుకు పోలిస్ స్టేషనలో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలకు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని, పరీక్ష కేంద్రాల వద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్లలో మాస్ కాపీయింగ్ మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పరీక్షలు జరిగే రోజుల్లో ఆర్టీసీ అధికారులు బస్సులు నడిపించాలని ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. జిల్లాలో పరీక్షలు నిర్వహించే పరీక్షలకు ప్రశ్న పత్రాలను పోలిసు వారి బందోబస్తు వుంచి తీసుకొని వెళ్లాలని, జిల్లాలోని రెవెన్యూ శాఖ పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా వుంచాలని , 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు , ఫ్యాన్లు, లైట్లు సరి అయిన విదంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని , వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. రజిత, ఆర్.టి.సి, సెస్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ కేసులను సహించేది లేదు

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన గ్రామసభలో జరిగిన గొడవ చిలికి చిలికి గాలివానగా మారి అది కాస్త పోలీస్ కేసుల వరకు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే అధికారుల సమక్షంలో జరిగిన గొడవను అన్యాయంగా అట్రసిటి కేసు వైపు మళ్లించి ఫిర్యాదులు చేయడం, కేసు నమోదు కావడం బాధాకరమని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రామ గౌడ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన శరత్ గౌడ్, లింగ స్వామి గౌడ్ లను సోమవారం పరామర్శించారు. అక్రమ కేసులను సహించేది లేదని అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపాలని. కేసులను ఉపసంహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి రంగు రామా గౌడ్, నియోజవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సంఘ సభ్యులు ఉన్నారు.



## మేయర్ పై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

కార్పోరేటర్లు అందరి పదవి కాలం కూడా నేటితో ముగియనుంది. దీంతో 24 గంటల్లో పదవి కాలం ముగిసిపోయే పరిస్థితుల్లో అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టిన దరఖాస్తు వల్ల బీఆర్ఎస్ పార్టీ వచ్చేది ఏమి ఉండదు. దీనివల్ల కేవలం ప్రజల్లో చర్చకు తీసుకరావడం తప్ప అవిశ్వాసం కోసం చేసిన దరఖాస్తుపై కలెక్టర్ స్పంది ంచి ఉత్తర ప్రత్యుత్తారలు చేసే లోపలే వారంతా మాజీలు అయిపోతారు. ఇలాటి పరిస్థితుల్లో అవిశ్వాసం అంశాన్ని తెరపైకి తీసుకవచ్చి వాళ్ళ నాయకుడిపై ఆరోపణలు చేసిన మేయర్ పై అవిశ్వాసం పెట్టీ మోరల్ సపోర్ట్ కోసమే నని బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు ఒకరు తెలిపారు.

కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతి అక్రమాలకు పాటుపడుతున్న మేయర్ సునీల్ రావు ను వెంటనే సస్పెండ్ చేయాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి జిల్లా కలెక్టర్ కి కంప్లైంట్ ఇచ్చినారు.గడిచిన ఐదు సంవత్సరాల నుండి నగర పాలక సంస్థలోని అన్ని విభాగాలలో అవినీతికి పాల్పడిన మేయర్ సునీల్ రావు పై వెంటనే విచారణ జరిపించాలి. ఇలాంటి అవినీతి మేయర్ సునీల్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## నాల టాంపరింగ్ !

(మొదటి పేజీ తరువాయి)

వివరణ కోరగా అలాంటిది ఏమి లేదు అని దాటవేశారు. వారు ఇరువురు కలిసి సమస్య పరిష్కారానికి మాట్లాడుకుంటున్నారని తెలిపారు.

## ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారి గా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కాంానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబం ధిత అధికారు లను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి, ఎస్ లత, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వండి

**- ప్రజావాణి లో జూలపల్లి వాసుల విజ్ఞప్తి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములకు సంబంధిం చి ఆన్ లైన్ లో నమోదు చేసి వన్ బీ, పహాణి లు వచ్చేలా, అలాగే కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చేలా చర్యలు తీసుకో వాలని కోరుతూ.. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన వాసులు పలువురు సోమ వారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాకు జూలపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 50, 50/1లలో దళిత సామాజిక వర్గానికి చెందిన మాకు వ్యవసాయ భూమి పంపిణీ చేసింది. మాకు ఎందుకు సంబంధించిన పాత పట్టా పాస్ పుస్తకాలు కూడా కలిగి ఉన్నాం . మా యొక్క భూమి ఆన్ లైన్ లో, వన్ బి, పాస్ బుక్ ఇవ్వలేదు. దీని వలన మాకు ప్రభుత్వం నుంచి 2018 నుంచి నేటి వరకు రావలసిన ఎలాంటి లబ్ధి కూడా చేకూర లేదు. అందువలన మా యొక్క వ్యవసాయ భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసి, వన్ బి, పహాణి, పాస్ బుక్ ఇప్పించి ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధి చేకూరేలా చేయగలరని కోరారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 28 జనవరి 2025 

## మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయం

**- ఎంఎస్పి రాష్ట్ర నాయకులు గుండా థామస్**

**సూర్య వేములవాడ**

కేంద్ర ప్రభుత్వం మందకృష్ణకు పద్మశ్రీ అవార్డ్ ప్రకటించడంపై ఎమ్మార్పీఎస్, ఎఎస్పీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు గుండా థామస్ హాజరై మాట్లాడుతూ మంద కృష్ణ చేసిన ఉద్యమ స్ఫూర్తిని గౌరవించి, పద్మశ్రీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉద్యమే



కాకుండా వృద్ధులు వితంతువుల వికలాంగుల పింఛన్ గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా వైద్యం చేయాలని ఆరోగ్యశ్రీ వంటి అనేక ప్రజా సమస్యలపై తనదైన శైలిలో ప్రశ్నినిస్తూ అనేక పథకాలను ప్రభుత్వలచె అమలు చేపించిన నాయకులు మందకృష్ణ అని కొనియాడారు. వారి ప్రజా పోరాటాలను గుర్తించి, ఈ అవార్డు ను ప్రకటించడం మాదిగ జాతి యొక్క ఆత్మగౌరవనికి ప్రతీక అని అని కొనియాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బొడ్డు రాములు, జిల్లా కో కన్వీనర్ దొబ్బల ఆనంద్, మండల ఉపాధ్యక్షులు పడిగేల బాబు, ప్రధాన కార్యదర్శి దోమకొండ మహేందర్, నాయకులు గుడిసె మనోజ్, జింక శ్రీధర్, మధు, అనిల్, ధనుష్, వరప్రసాద్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటాన్ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్య ఎండపల్లి**

భారత జాతీయ జెండాను భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అవమాన పరిచిన వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎండపల్లి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చెన్న కుమార స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామిలు మాట్లాడుతూ రాజారాం పల్లి గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో



ఇరువర్గాల మధ్య తగాదాలో రాజరాంపల్లి తాజా మాజీ సర్పంచ్ గేల్లు చంద్రశేఖర్ యాదవ్ జాతీయ జెండాను పక్కన పెట్టడం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ ల చిత్రపటాలను పక్కకు విసిరేయడం జాతీయ చిహ్నాలను,మహనీయులను అవమానపరచడమేనని అలాంటి వారిపై 1971 యాక్ట్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎంఎస్పి ఎమ్మార్పీఎస్‌లు డిమాండ్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్, ఎండపల్లి మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, సీనియర్ నాయకులు చొప్పదండి సతీష్, మంతెన లక్ష్మణ్, చుంచు మల్లేశం, చొప్పదండి బుచ్చి లింగయ్య, లింగంపల్లి లక్ష్మీరాజం, తాడూరి హనుమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బచ్చుల వినయ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుంక తిరుపతి, చిలుక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజల వద్ద నుండి స్వీకరించిన ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకే గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల



అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరి ంచేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## డోర్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో డోర్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అసోసియేషన్ బాధ్యులతో కలిసి ఆవిష్కరించి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల(డోర్స్) అధ్యక్షులు జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేషాద్రి, ట్రెజరర్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్స్ జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ రాధాభాయ్, డీసీఓ రామకృష్ణ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి ఆపరేషన్ శిభిరం

**- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటుకం శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిభిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటుకం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేకుర్తి కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని, ఆపరేషన్ అనంతరం ఉచితంగా మందులు, కళ్ళద్దాలు పంపిణీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఆపరేషన్ చేయించుకునే వారు రేషన్ కార్డు, ఆధార కార్డు జిరాక్స్‌లతో పాటు ఆసుపత్రిలో ఉండడానికి కావాల్సిన సదుపాయాలు సమకూర్చుకోవాలని సూచించారు. వివరాలకు 9866336080 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## ఉన్నత చదువులకు క్రీడలు ప్రామాణికం

**- డి.ఎస్.పి చంద్రశేఖర్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



అఖిల భారత విద్యార్థి పరిషత్ సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ 2025 సంవత్సర క్రీడలను సోమవారం నిర్వహించారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేలో భారత్ లో భాగంగా విద్యార్థుల కు కబడ్డీ,కోకో పోటీలను నిర్వహించారు. ఇట్టి ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డి.ఎస్.పి చంద్రశేఖర్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు మొబైల్ ఫోన్లను వదిలిపెట్టి క్రీడా మైదానాల వైపు పరుగెత్తాలని అన్నారు. శారీరక మానసిక



ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని రాబోయే రోజుల్లో ఉన్నత చదువులకు ఉద్యోగ అవకాశాలకు క్రీడలు ఒక ప్రామాణికం కానుందని చంద్రశేఖర్ తెలిపారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మందకృష్ణకు పద్మ శ్రీ అవార్డ్ వచ్చినందుకు గాను చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యకమంలో మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు జోగు జగన్, నరేష్, సందీప్, స్వామి, గణేష్, ప్రవీణ్, సాహు, ప్రవీణ్, రాము, శ్రీకంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం అధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పద్మ శ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉప కులాలకు 59 కులాలకు వర్గీకరణ కొసం ముప్పై సం రాలుగా పోరాటం చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ అవార్డు అందించారన్నారు నిరుపేద బడుగు బలహీనర్గాలకు కొసం, వికలాంగుల సంక్షేమం, పోరాటం చేస్తున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రాజేష్, చంద్రయ్య, రాజం, రాజయ్య, కృష్ణ, డేవిడ్, రాజారాం, అశోక్ ఎల్లయ్య, దేవ రాజు ఉన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**




రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం వాహనదారులకు ఉచిత కంటి పరీక్షలు చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయగా సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దములు,ఆపరేషన్లు చేయుటకు నిర్ణయించారు. ప్రతి వాహనదారుడు కంటి పరీక్షలు చేయించుకో వాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన పూర్వ విద్యార్థులు

**సూర్య-కోరుట్ల రూరల్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగుకు రోటరీ క్లబ్ ముంబై వారిఆధ్వర్యంలో మ్యూజిక్ సౌండ్ సిస్టంను అందజేసి ఉదారతను చాటుకున్నారు.డెబ్బై ఆరవ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ ముంబై వారు 38 వేల 800 వందల రూపాయల విలువగల మ్యూజిక్ సిస్టం గ్రామ పూర్వ విద్యార్థి ఆడెపు శివరాములు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సి.ఆనంద్‌కు అందింజేశారు. ఈ కార్యక్ర మంలో ఆడేపు శివ రాములు మాట్లాడుతూ గ్రామ పూర్వ విద్యార్థినైన, నేను పాఠశాల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠ



శాల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన పూర్వ విద్యార్థులు సి.ఆనంద్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ముంబై వారు గతంలో పాఠశాలకు కంప్యూటర్, గ్రైండర్, స్మార్ట్ టీవీతో, పాటు వేసవి సెలవుల్లో విద్యార్థులకు చల్లని నీరు అందించడానికి కావలసినటువంటి బ్లూ స్టార్ వాటర్ కూలర్‌తో పాటుగా, నేడు మ్యూజిక్ సౌండ్ సిస్టం పాఠశాలకు అందించినందుకు వారికి ప్రధానోపాధ్యాయుడు కృతజ్ఞభివందనాలు తెలిపారు.అదేవిధంగా గ్రామ ప్రజలు,పాఠశాల అభివృద్ధికై తమ వంతు సహకారం అందించి జిల్లాలోనే ఉన్నతమైనటువంటి పాఠశాలగా తీర్చిదిద్దాలని పూర్వ విద్యార్థి కోరారు. అదేవిధంగా విద్యార్థుల అభ్యున్నతికై తమ వంతు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో ఆడెపు శివరాములును గ్రామ ప్రజలు, ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు.

## పాతపెన్షన్ విధానాన్ని అమలు పరచాలి

**సూర్య జగిత్యాల**



గత ఆగస్టు మాసంలో కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన సోమనాథన కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ఆర్థిక శాఖ ఈనెల 14న విడుదల చేసిన గెజిట్ ప్రకారం 1-4-2025 నుండి అమలు చేయబోతున్న (యుపిఎస్) ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం లంచ్ అవర్‌లో జగిత్యాల అర్బన్ రూరల్ మండల తహసిల్దార్‌కు ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్ర ప్రభుత్వం చేరవద్దని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని వారు అన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యాదేవి, పద్మా, రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, విజయ్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవియన్ రాజు, చీటి భూపతి రావు, దుబ్బయ్య, శశికళ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు, హరీష్, షఫీ, రమేష, శోభన్ బాబు, తిరుపతి, వేణుగోపాల్, ప్రభాకర్, రాజేష్, బాపురెడ్డి, సదానంద చారి, నాగార్జున, నరేష్, సుఖేష్, అబ్దుల్లా, బేగ్, సుమలత, అరుణ, రాజేష్ పాల్గొన్నారు.

## సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**- జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి కృష్ణారావు**

**సూర్య-కోరుట్ల**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన యువజన సంఘంకు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి, పాలకమండలి సభ్యులు జువ్వాడి నర్సింగా రావు, జువ్వాడి కృష్ణారావులను వేరువేరుగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్ రావు సంఘ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఆయన ఇచ్చిన నిధులతోనే సంఘ భవనము నిర్మాణము ప్రారంభం జరిగిందని అన్నారు. రత్నాకర్ రావు సంఘ అభివృద్ధికి చేసిన సేవలను తమ సంఘ సభ్యులము మర్చిపోమన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ సంఘానికి సంబంధించిన మిగతా అభివృద్ధి పనుల కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గోరుమంతల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్ల మైఖేల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల నాయకులు బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, తేలు కంటి శంకరయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేత

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పూర్వ విద్యార్థులు) విజినరీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 7వేల రూపాయలు విలువచేసే కలర్ ప్రింటర్ ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు కు అందజేశారు.ఈ సందర్భంగా విజినరీ యూత్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్టాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందని, మన గ్రామ విద్యార్థులను మన పాఠశాలలో చేర్పించి చదివించాలని గ్రామస్తులను కోరారు.కాగా విజినరీ యూత్ సభ్యులను గ్రామస్తులు, పలువురు అభినందించి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాద శేఖర్,అత్తినేని గంగరాజం,దిండిగాల రాజేష్, ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డి,హరికృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని సర్వరాజ్ పూర్ గ్రామంలో గౌరవ మండల ప్రత్యేక అధికారి రవి ప్రసాద్ డిఎప్ఒ అధ్యక్షతన నాలుగు సంక్షేమపతకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాకు లబ్ధిదారులు అందరికీ మంజూరు పాత్రాల పంపిణీ కార్యక్రమం ఒంటి గంటకు సిఎం సందేశంతో కార్యక్రమం ప్రారంభం జరిగింది. ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నరసింగరావు, ఎం ఆర్ ఓ కిషన్, ఎం పి డి ఓ రామకృష్ణ, ఎం పి ఓ గ్రామ ప్రత్యేక అధికారి కృపాకర్, ఎం ఏ ఓ నాగ మణి, ఏ పి ఓ, డిటి ఎఇఒ, పంచాయతీ కార్యదర్శి మాధవి, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కలిసి అదనపు కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం కోసం ప్రభుత్వ విప్‌కు వినతి

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం శ్రీ రాముల పల్లె ఇబ్రహీం నగర్ ప్రజలు సోమవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు క్రీడా మైదానం కోసం వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద ఉన్న స్థలం రైతుల వరి ధాన్యం కోసం సరిపోక రోడ్ల పక్కన ధాన్యం పోస్తూ నానా ఇబ్బందులు పడుతున్నరని, ఐకెపి సెంటర్ వద్ద ఉన్న స్థలాన్ని చదును చేయాలని వినతిపత్రంలో కోరారు.అలాగే గ్రామ యువకులకు క్రీడా మైదానం లేక పక్క గ్రామాలకు వెళ్లి ఆడుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి గొల్లపెల్లి ఎమ్మార్వో కు గ్రామ ప్రజల ముందు యువకుల ముందు చరవాణి ద్వారా చెప్పి ఫీల్డ్ మీదికి వెళ్లి సర్వే చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గ్రామ యువకులు గ్రామ నాయకులు రైతులు అడగగానే సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వం సిపిఎస్‌కు బదులుగా యుపిఎస్ గెజిట్ ప్రవేశపెట్టిన దానికి వ్యతిరేకిస్తూ నిరసన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం సిపిఎస్‌కు బదులుగా ప్రవేశ పెట్టిన అన్ఫైడ్ పెన్షన్ స్కీం సిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ పి పి టి ఆర్ యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం ఈ రోజు 27 /01/2025 మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఎమ్మార్వో ఇబ్రహీంపట్నంకు వినతి పత్రం పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్షులు జె అశోక్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానంలో తెలంగాణ ప్రభుత్వం చేరవద్దని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దు చేసి సిపిఎస్‌ను ప్రవేశ పెట్టాలని టెక్నిషన్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ అశోక్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, జిల్లా కార్యదర్శి శ్రీధర్ కుమార్, రాజేష్, మండల అసోసియేషన్ అధ్యక్షులు శివకళ్యాణ్, మండల కార్యదర్శి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన మాస్టర్ ప్లాన్ అమలు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల మున్సిపల్ పరిధిలో మాస్టర్ ప్లాన్ అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.దీని కొరకై పట్టణంలో డ్రోన్ సర్వే కోసమై ప్రభుత్వం ఆదేశించి నట్లు తెలిపారు.ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 28 జనవరి 2025 5


# ఊషన్నపల్లి పాఠశాలకు బెస్ట్ స్కూల్ అవార్డు

**- ఉపాధ్యాయుల పనితీరు, ఎఫ్ఎల్ఎన్ ఫలితాల ఆధారంగా ఎంపిక**
**- కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బెస్ట్ స్కూల్ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పత్రాన్ని అందుకున్నారు. పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచడం, దాన్ని అద్భుతంగా తయారు చేయడమే కాకుండా ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్లు పగడ్బందీగా అమలు చేస్తున్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణిత సామర్థ్యాల్లో పాఠశాల పిల్లల్ని





అగ్రగామిగా నిలుపుతున్నారు. ఇటీవల రెండు పర్యాయాలు జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు పాఠశాలను సందర్శించి, సంబంధిత సబ్జెక్టుల్లోని సామర్థ్యాలను పరీక్షించారు. నిర్దేశించిన సామర్థ్యంల్లో పిల్లలు ప్రతిభ కనబరచడంతో వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వారు జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వడంతో ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బెస్ట్ స్కూల్ అవార్డుకు ఎంపిక చేశారు.ఇటీవల మహారాష్ట్రలోని లక్నోకు చెందిన దేవి స్వచ్ఛంద సంస్థ పెడగాజి విభాగం సభ్యులు ఊషన్నపల్లి పాఠశాలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, పిల్లలు ఉపాధ్యాయులను అభినందించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పత్రాన్ని అందుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని వారికి అందజేశారు. పిల్లల ప్రతిభ అంశాల ఆధారంగా ఊషన్నపల్లి పాఠశాలను ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి, డీఆర్పీలు, ఇతర అధికారులకు ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లల్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత, అధికారులు ప్రజాప్రతినిధులు, ఎపిపిసి చైర్మన్, సభ్యులు ఉపాధ్యాయులు, సీఆర్పీలు, పిల్లల తల్లిదండ్రులు, ఊషన్నపల్లి గ్రామస్తులు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజలు, పలువురు అభినందించారు.

# మాకు సింగరేణితో ప్రాణ హాని ఉంది

**- బ్లాస్టింగ్‌లతో భయపెడుతున్నారు - యంత్రాలను మీదికి తోలుతున్నారు**
**- మాజీ సర్పంచ్‌తో సహా పలువురు బాధితుల ఆవేదన**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మా ప్రాణాలకు సింగరేణి యాజమాన్యంతో ప్రాణ హాని ఉందని రామగిరి మండలం లద్నాపూర్ మాజీ సర్పంచ్ బడికెల విజయ, ఆమె భర్త బడికెల శ్రీనివాస్‌లు ఆరోపించారు. లద్నాపూర్ గ్రామంలో తమ గృహాలకు నష్టపరిహారం ఇవ్వడం లేదని సోమవారం నిరసన వ్యక్తం చేశారు. 2015 లో తమ గృహాన్ని తొలగించే ప్రక్రియ ప్రారంభమైందని, ప్రస్తుతానికి పూర్తిస్థాయిలో గృహాలను తొలగిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో తన గృహంతో పాటు మరో ఎనిమిది మంది గృహాలకు నష్టపరిహారం చెల్లించకుండా, డోజర్లతో కూలగొట్టడానికి జీఎం నరేంద్ర.సుధాకర్ రావు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. క్వారీ దగ్గరకు వచ్చిందని,



సింగరేణి బ్లాస్టింగ్ తో తమకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఇండ్ల చుట్టూ డోజర్లు తిరగడం, మరోపక్క బ్లాస్టింగ్‌లు, రాత్రి వేళలో పాములు, క్రిమి కీటకాలతో తాము పోరాడుతున్నామని బాధితులందరూ ఆరోపించారు. భూ సేకరణలో డీ.డీ/డీ.ఎన్ సమయంలో తమ గృహాలు ఉన్నట్లు వీడియోలు ఉన్నాయని వాటిని పరిగణనలోకి తీసుకోమని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్.జి-3 కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని వారు తెలిపారు. తమ గోడు వినే వారు లేరని ఆరోపించారు. తమకు నష్టపరిహారం చెల్లించే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీలు రొడ్డ శ్రీనివాస్, మెదగొని ఉమా రాజన్న, రామిళ్ల దుర్గయ్య, మాజీ సర్పంచ్ పెద్దపల్లి శ్రీనివాస్, పుల్లెల సంజీవ్, పర్వవేన శంకర్, చిప్ప సతీష్, గొల్లపల్లి నరేష్ పాల్గొన్నారు.

**- అందరికీ నష్టపరిహారం చెల్లించాము, జీఎం సుధాకర్ రావు**

లద్నాపూర్ గ్రామ భూ నిర్వాసితులందరికీ నష్టపరిహారం చెల్లించామని ఆర్జీ -3 జీఎం సుధాకర్ రావు తెలిపారు. సింగరేణి సంస్థ ఎవరిని ఇబ్బంది పెట్టదని నిబంధనల ప్రకారమే నడుచుకుంటుందని తెలిపారు.

## మహిళలందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**- ఉషా కంపెనీ డిప్యూటీ మేనేజర్ రాజ్ కుమార్**

**సూర్య, మంథని**



మహిళలు స్వశక్తితో ఉపాధి అవకాశాలు అందుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ సౌత్ ఇండియా డిప్యూటీ మేనేజర్ టి.రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉషా కంపెనీ సి.ఎస్.ఆర్ ప్రోగ్రాం ద్వారా 13 లక్షల మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశామని, ఎంతోమంది కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లో ఉండి ఉపాధి పొందుతూ అనేకులకు ఉపాధి కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలు ఎం.ఎస్.ఎం.ఈ రిజిస్ట్రేషన్ పొంది ముద్ర లోన్లు అందుకొని పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఆయన కోరారు. మంథనిలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో 15 మందికి శిక్షణ ఇప్పించి ధ్రువీకరణ పత్రం తో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా డాక్టర్ వల్లూరి ప్రభాకర్, మేకల మల్లేశం, ఎంకె జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**- సిఐ అనిల్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులకు సోమవారం ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని వివరించారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుందని, దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్ లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. పెరిగిన కోడిగుడ్ల ధరకు అనుగుణంగా చెల్లించాలని తమరు ఇతర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనియెడల వంటలు నిలిపివేస్తామని చేయించి చెప్పారు. కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే సమ్మె తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూశాల రమేష్ హెచ్చరించారు.అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గొల్లపల్లి రజిత, పాటకుల కళావతి, నూనేటి రాధమ్మ, రేణుక, రాజ్ కుమార్, గుమ్మడి వరలక్ష్మి, జంగం లక్ష్మి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం

**- పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




రక్తదానం ప్రాణ దానంతో సమానమని ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. 36వ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బసంత్ నగర్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురి అయినప్పుడు క్షతగాత్రులకు అత్యవసరమైనది రక్తమే అని అన్నారు. మీరు చేసే రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వాళ్ల ప్రాణాలను నిలబెడుతుందని, వారి జీవితాన్ని కాపాడిన వారు అవుతా రని అన్నారు. రక్తదానంపై అపోహలు వీడాలని ప్రతి ఒక్కరూ ఆరు నెలల కు ఒకసారి రక్తదానం చేయవచ్చని ఇందుకోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందం గా ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బసంతనగర్ ఎస్ఐ స్వామి, ఎన్‌హెచ్ ఎం బ్లడ్ సెంటర్, రెడ్‌క్రాస్ సొసైటీ వెంకటేశ్వర్ రావు, రాజగోపాల్ రావు, హెచ్‌కె ఆర్ అండ్ ఫెయిర్‌వేస్ టీం ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ, మేనేజర్ కన్న బాబు, ఎపిఎం, పిఆర్ రాము, హెచ్ఆర్ సుజిత, టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం వర్కర్లకు పదివేల రూపాయలు చెల్లించాలి

**- యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మధ్యాహ్నం భోజనం పథకంలో వంట చేసే వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకుల హామీ మేరకు నెలకు పది వేల రూపాయల వేతనం ఇవ్వాలని అలాగే మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి ఇరవై ఐదు రూపాయలు మెన్ చార్జీలు చెల్లించాలని, ఇప్పుడు చెల్లిస్తున్న రేట్లతో వంట చేయలేమని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారదలు ఉన్నారు. ఏ ఐ టీ యు సీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్లతో కలిసి జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారద, యూ.రాజు, కె. జగన్,ఏ ఐ టీ యూ సీ నాయకులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా



పద్మ, శారదలు మాట్లాడుతూ మార్కెట్లో కోడిగుడ్డు ధర ఎనిమిది రూపాయలుంటే ప్రభుత్వం 5 రూపాయలు చెల్లిస్తుందని ఒక్క కోడిగుడ్డుకు 3 రూపాయలు నష్టంతో మధ్యాహ్న భోజనం వర్కర్లు విద్యార్థులకు అందించలేరని, ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు. మార్కెట్ ధరలకనుగుణంగా మెనూ చార్జీలు లేనందున రెండు కూరలతో భోజనం పెట్టలేరని ఆయన పేర్కొన్నారు. వంట కార్మికులను తొలగించకుండా జిఓ జారిచేయాలని వారు డిమాండ్ చేశారు. వంట సందర్భంగా కార్మికులకు జరుగుతున్న ప్రమాదాల కోసం ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు. గత 9నెలలుగా పెండింగులో ఉన్న కోడిగుడ్డు బిల్లులను వంట కార్మికులకు వెంటనే చెల్లించాలని పద్మ, శారదలు ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు రాగి జావ చేయడానికి ప్రభుత్వం ఎలాంటి పారితోషికం ఇవ్వడం లేనందున జావా పిల్లలకు అందించలేమని వారు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం భోజనం వర్కర్లు, ఏ ఐ టీ యూ సీ నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు,జిల్లా ఉపాధ్యక్షులు మునుగురి హన్మంత్, భూమేష్, జగిత్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్,, మధ్యాహ్న భోజనం వంట కార్మికులు శారద, బీ.లక్ష్మి, మల్లేశ్వరి, కె.లక్ష్మి, జరినబేగం, లత, రాధ,అనూష,పద్మ, దేవక్క, హారిక, రజిత, జయశ్రీ, గంగు, కవిత, భాగ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతి ఉత్సవాలకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్‌కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న మార్కండేయ జయంతి సందర్భంగా ఆహ్వాన పత్రిక అందించి



అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కు కమిటీ సభ్యులు ఆహ్వానించి సన్మానించారు. అనంతరం పట్టణ అభి వృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్‌గా పదవీ బాధ్యతలు ముగిసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవి బాధ్యతలు చేపట్టలన్నారు. ఈకార్యక్రమంలో బుగ్గారం మండలం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ఉన్నారు.

## మల్లాపూర్ ప్రీమియర్ క్రీకెట్ లీగ్-3 ప్రారంభం

**- ప్రతిభను వెలికితీసేందుకే క్రీడలు సుజిత్ రావు**

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలో నిర్వహించే మల్లాపూర్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ – 3వ సీజన్ ను టీపీసీసి డెలిగేట్



కల్వకుంట్ల సుజిత్ రావు సోమవారం ప్రారంభించారు. అనంతరం జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ.. యువతలో ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు నిర్వహించడం అభినందనీయం అని నిర్వాహకులను అభినందిస్తూ యువకులు సదావకాశంగా పాల్గొని ఉత్సాహంతో ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, ఎంపిఎల్ చైర్మన్ మహబూబ్ ఖాన్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, అంతడుపుల నర్సయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లల జలపతి రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, ఫిషర్మన్ మండల అధ్యక్షులు రొడ్డ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం, స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లిమండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో తహిసిల్దార్‌కు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ నుండి యుపిఎస్ కాకుండా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు



చేయాలని పి ఆర్ టి యు టీఎస్, ఎండపల్లి మండల శాఖ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మ రవి, జోగం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సంతోష్, జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బందికి బీరువా బహుకరణ

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామపంచాయతిలో గల వైద్యసిబ్బంది అయినా ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు మందులు భద్రపరచుకోవడానికి బీరువా కొరకై



జెఎంఆర్ ట్రస్ట్ నిర్వాహకులు జీరెడ్డి మహేందర్ రెడ్డిని ఏఎన్ఎంలు లావణ్య, విజయలక్ష్మి ఆశ వర్కర్లు ప్రమీల, కవితలు కోరగా తక్షణమే స్పందించి వారి కోరిక మేరకు సోమవారం రోజున అంబారిపేట వైద్యాధికారి లవకుమార్, హెల్త్‌అసిస్టెంట్ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మహేందర్ రెడ్డి బీరువాను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డికి వైద్య సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామ కార్యదర్శి గోమాతి, మాజీ సర్పంచ్ గోపాల లచ్చయ్య, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొత్తూరు లింగయ్య, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పొన్నం గురువయ్య, గోపాల రాజయ్య, సుంకపాక లచ్చయ్య, సుంకపాక దేవదాసు, చొప్పదండి రాజు, నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల క్లబ్ 2025-26 సంవత్సర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు 2024-25 కార్యద







ర్శి కుర్మ సుదర్శన్ రెడ్డి సోమవారం తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఏం.డి రుక్మొద్దిన్,సంయుక్త కార్యదర్శి గట్టు రమేష్ నర్సయ్య,కోశాధికారిగా సింగని రమేష్,సాంస్కృతిక కార్యదర్శి వాసరి రవి, క్రీడా కార్యదర్శిగా బత్తిని భూమయ్య, కార్యవర్గ సభ్యులుగా బూసనవేని శ్రీనివాస్, గంప ఆనందం, చౌడారపు లక్ష్మీనారాయణ,కొత్తపెల్లి ప్రసాద్,ఏలేటి నరసింహారెడ్డి,బొంగోని భూమాగౌడ్, ఆర్మూర్ నరేందర్,జీవన్,గౌరవ సలహాదారులుగా ఎద్దండి లింగారెడ్డి, చల్ల శేఖర్ రెడ్డి తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కోపరేటివ్ సొసైటీ సంఘాన్ని వర్షకొండ గ్రామానికి ఏర్పాటు చేయాలని కలెక్టర్కు వినతిపత్రం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామానికి కో-పరేటివ్ సొసైటీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం



అందజేశారు. గతంలో వర్షకొండ కోపరేటివ్ సొసైటీ సంఘం ఉండేదని దాన్ని ఇబ్రహీంపట్నంలో విలీనం చేయడంతో డబ్బా కొండాపూర్ వర్షికొండ గ్రామాల రైతులు సరైన టైంలో విత్తనాలు, ఎరువులు అందక మా గ్రామాల రైతు లు ఇబ్బందులకు గురవుతున్నామని మా సమస్యను గుర్తించి కోపరేట్ సొసైటీ సంఘాన్ని ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిచ్చరి ప్రకాష్ సల్కం గణేష్ దోమకొండ రాజన్న గంగ విజయ్ శంకర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**సూర్య కోరుట్ల రూరల్**

ఆదివారం సాయంత్రం మోహన్ రావు పేట గ్రామ శివారులోని పోచమ్మ ఆలయం పరిసరాల్లో పేకాట ఆడుతున్నారు అన్న పక్క సమాచారంతో, ఎస్ఐ శ్రీకాంత్, ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు పేకాట వస్తావరానికి వెళ్లి ఐదు గురిని పట్టుకొని కేసు నమోదు చేసి, వారి నుండి ఐదువేల యాబది రూపాయల నగదు 52 పేక ముక్కలు సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## ఎమ్మెల్యే పల్లాపై కాంగ్రెస్ గుండాల దాడి సిగ్గు చేటు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కాంగ్రెస్ గుండాల దాడి చేయడం సిగ్గు చేయటానికి



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ జనగామ శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కొంత మంది కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జనగామ నియోజకవర్గంలో ఎర్రగుంట తండాలో నిర్వహించిన ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని కోరితే బి ఆర్ఎస్ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం ఏంటని ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోగా ఒక ఎమ్మెల్యేపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను విచ్చలవిడిగా రక్తం వచ్చేలా లాఠీ ఛార్జ్ చేయడం బాధాకరమని,రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. కెసిఆర్ నాయకత్వం లో ప్రజల పక్షాన నిలబడి ఇచ్చిన హామీలను అమలు పరిచే వరకు వెంటాడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముష్కం అనిల్ గౌడ్, శ్రీకాంత్, సంపత్,నిఖిల్,అక్రమ్,అసిన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు చేయూత

**సూర్య సిరిసిల్ల టౌన్ 04**





సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ సాయినగర్‌లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదములో చత్తీస్ గడ్ నుంచి బతుకు దెరువు నిమిత్తం వచ్చిన వలస కార్మికుల గుడిసెలు ప్రమాదవశాత్తు అగ్నికి అహుతి అయ్యాయి. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు స్పందించి బాధితులకు,వంట సామాగ్రి, బ్లాంకెట్స్,దుప్పట్లు,బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఛైర్మెన్ గుడ్ల రవి,వైస్ ఛైర్మెన్ ప్రయకరావు,వేణు కుమార్,సెక్రటరీ శివప్రసాద్,కోశాధికారి బుడిమే శివ,సభ్యులు సంగీతం శ్రీనివాస్,ఎల్ల లక్ష్మినారాయణ, రఘు, భాస్కర్, సునీల్, జిల్లా గ్రంధాలయం ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంతోనే సర్పంచ్‌గా గెలిచా

**- బాబా సాహెబ్ అంబేద్కర్ అంటే గౌరవం**

**సూర్య ఎండపల్లి**

బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే తనకు అపారమైన గౌరవం అని ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే సర్పం



చ్ కాగలిగానని రాజారాంపల్లి మాజీ సర్పంచ్ గేల్లు చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం రాజరాంపల్లిలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు జరిగిన ఘటనలో తాను ఏ తప్పు చేయలేదని, తాను చిత్రపటాలు తీసిన విధానాన్ని కొందరు వక్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లు ఆరోపించారు. కొందరు వ్యక్తులు కావాలనే తనపై బురద జల్లు తున్నారని అన్నారు అంబేద్కర్ చిత్రపటంపై దళిత సంఘాలు ఆరోపణలు చేసిన నేపథ్యంలో బహిరంగ క్షమాపణ తెలిపారు.

## బుల్ డోజర్‌లతో ఇల్లు నేలమట్టం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 సింగరేణి భూ నిర్వాసిత గ్రామమైన లద్నాపూర్ గ్రామంలో గృహాలను బుల్ డోజర్లు నేలమట్టం చేస్తున్నాయి. ఓసీపీ-2 విస్తరణలో



భాగంగా ఈ గ్రామాన్ని సింగరేణి యాజ మాన్యం నష్టపరిహారం చెల్లించి తీసుకుంది. ఈ క్రమంలో భూ నిర్వాసితు లు వదిలేసి పోయిన గృహాలను డోజర్లు చదను చేస్తున్నాయి. ఇందులో నష్టపరిహారం చెల్లించలేదని సుమారు 8 గృహాలు ఉన్నాయని, డోజర్ తమ గృహం వైపు రావద్దని మాజీ సర్పంచ్ బడికల విజయ-శ్రీనివాసులు హెచ్చరించారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంఎల్‌ఏ

**సూర్య గన్నేరువరం**

మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ పనులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులతో చేపట్టనున్నారు. గ్రామ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. పారువెల్ల గ్రామంలో రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందని, ఇది ఆర్థిక కార్యకలాపాల వేగవంతానికి దోహదపడుతుందని వివరించారు. సీసీ రోడ్ల నిర్మాణం కోసం MGNREGS పథకం కింద విడుదలైన రూ.10 లక్షల నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ పనులను అత్యుత్తమంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రోడ్లు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, సుళువైన ప్రయాణం, అందుబాటులో వసతులు కల్పిస్తాయని వివరించారు. ప్రజల భాగస్వామ్యం గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు ఈగ రాజయ్య, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ లింగంపల్లి శ్రీకాంత్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మంకాలి మల్లికార్జున్, మాజీ సర్పంచ్ సంగు దేవయ్య, సంగు వేణు, బద్దం రాంరెడ్డి, బోడ నరసింహారెడ్డి, మంకలి రామయ్య, మ్యాంకలి లస్మయ్య, లింగంపల్లి శేఖర్, ఎల్లల ముత్యం రెడ్డి, లింగంపల్లి లస్మయ్య, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అవసరం

## - వర్క్ షాప్‌లో మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

పరిశ్రమలకు కావలసిన నైపుణ్యము గల మానవ వనరులను అందించేందుకు విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అవసరము, అధ్యాపకులు పరిశ్రమలలో వస్తున్న కొత్త కొత్త సాంకేతిక విజ్ఞానమును నేర్చుకొని విద్యార్థులకు బోధించినచో పరిశ్రమలకు నైపుణ్యము గల మానవ వనరులు దొరుకుతాయని కిట్స్ కాలేజీ కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం కిట్స్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "అటల్ ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం అడ్వాన్సస్ ఇన్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ ఇండస్ట్రీ 4.0 సినారియో అనే అంశంపై ఆరు రోజుల వర్క్ షాప్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవన నాగరికత పారిశ్రామిక ప్రగతి పై ఆధారపడి ఉంటుందని అన్నారు. వరంగల్ ఎన్ఐటి డాక్టర్ ఏ.కుమార్ మాట్లాడుతూ రాబోయే భవిష్యత్తు కోర్ ఇంజనీరింగ్ బ్రాంచెస్, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లకు ఉంటుందని, ఈ విభాగాలలో చదివే విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకొని, చేయవలసిన పనిని కంప్యూటర్ ద్వారా చేసినచో పారిశ్రామిక ఉత్పత్తి గణనీయంగా పెరిగి మేక్ ఇన్ ఇండియా మరింత పెరిగి భారతదేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని అన్నారు. భారత దేశంలో నిరుద్యోగము నిర్మూలించాలంటే పారిశ్రామిక ప్రగతి ముఖ్యమైనదని, వ్యవసాయ సంబంధిత పరికరాల పైన మరింత పరిశోధనలు జరిగి వ్యవసాయాన్ని సులభతరం చేసి ఉత్పత్తులను పెంచాలని ఉద్బోధించారు. మానవాళికి అవసరమైన పరిశోధనలు చేసే అధ్యాపకులు ప్రస్తుత సమాజానికి కావాలని, ఈ కాలంలో అధ్యాపక వృత్తి అంటే కేవలం బోధన మాత్రమే కాదని, పరిశోధనలు తప్పనిసరి అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ ఈ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌లో దేశంలోని వివిధ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో నిష్ణాతులైన వారిచే శిక్షణ ఇప్పిస్తున్నామని, అధ్యాపకులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శిక్షణలో భాగముగా అధ్యాపకులకు పలు విషయాలను చర్చించి, వారికి ప్రయోగపూర్వకముగా వివరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధిలో ఆటోమేషన్, రోబోటిక్ విభాగాలు ఎంతో ప్రాముఖ్యత వహిస్తున్నాయని, మానవునికి, రోబోటిక్ యంత్రానికి మంచి అవగాహన ఉండాలని వివరించారు, ఈ విద్యా సంవత్సరంలో కళాశాలకు రెండు అటల్ శిక్షణ శిబిరాలకు యుజిసి ఎంపిక చేసిందని, ఈ వర్క్ షాప్ రెండవ శిక్షణ శిబిరం అని వివరించారు. డాక్టర్ జి.మల్లయ్య మాట్లాడుతూ అధ్యాపకులను, పనిచేసే వారిని ఈ కార్యశాలకు ఆహ్వానించారు. అధ్యాపకులు, పారిశ్రామిక సంబంధిత అభ్యర్థులు దాదాపు 60 మంది ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, ఆధునిక వైజ్ఞానిక ఆవిష్కరణలను తెలియజేయుట ఈ కార్యశాల యొక్క ముఖ్య ఉద్దేశ్యము అని వివరించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త మెకానికల్ ఇంజనీరింగ్ సహాధ్యాపకుడు డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ జి. మల్లయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.




## కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

**- విగ్రహాన్ని ఆవిష్కరించిన మేయర్ సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఒకటో డివిజన్ తీగల గుటపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తీగల గుట్టపల్లిలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం రోజున మేయర్ సునీల్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం ఆలోచన చేసిన మహనీయుల్లో అంబేద్కర్ ఒకరన్నారు. దేశానికి అంబేద్కర్ చూపిన మార్గం, రాజ్యాంగం నేడు దిక్సూచిలా మారిందన్నారు. అంటరానితనం, కుల వివక్ష, స్వేచ్ఛ, సమానత్వం పై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. విగ్రవిష్కరణ కార్యక్రమ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు రాపర్తి విజయ, బండ సుమా రమణారెడ్డి, సతీష్, దురిశెట్టి అనుప్, కాసర్ల ఆనంద్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కైలాస నవీన్, తెలంగాణ అంబేద్కర్ సంఘం తీగలగుట్టపల్లి నాయకులు జంగపెల్లి వినోద్ కుమార్, జకినపల్లి రాజు, నెరవట్ల మధు, నీరుకుల్ల మహేందర్,కన్నం నవీన్ సంయుక్త,కొంకటి ప్రవీణ్,నీరుకుల్ల కళ్యాణ్,జంగం వినయ్,ఆరెపల్లి సిద్ధార్థ్ లతోపాటు మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య, కవంపల్లి రవీందర్,నీరుకుల్ల అనిల్ కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు సుద్దాల లక్ష్మణ్,సముద్రాల అజయ్, జిల్లా అధ్యక్షులు గొష్కి శంకర్,రాష్ట్ర కార్యదర్శి గజ్జల ఆనందరావు రాష్ట్ర ప్రణాళిక టి ఏ వై ఎస్ సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ కంట్రోలర్‌గా పడాల రవీందర్ గౌడ్ ఎంపిక

**సూర్య కరీంనగర్ టౌన్**

ఆర్టీసీ కరీంనగర్ 1 డిపోలో కంట్రోలర్‌గా విధులు నిర్వహిస్తున్న పడాల రవీందర్ గౌడ్ ఉత్తమ కంట్రోలర్‌గా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయ మాధురి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు. రవీందర్ ఎంపిక పట్ల డిపో సూపర్వైజర్‌లు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.



## న్యాయవాది గాధం స్వామి యాదవ్‌కు సన్మానం

**సూర్య కొత్తపల్లి**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం అయిన గాదం స్వామి యాదవ్‌ను పలువురు కాలనీవాసులు సన్మానించారు. భవిష్యత్తులో స్వామి యాదవ్ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి చిల్డ్రన్స్ పార్క్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ నివిక 2 వ జన్మదిన వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలోని అను మల్ల చంద్రమౌళి కుమారుడు శ్రీనివాస్ కుమార్తె శ్రీనివికా రెండవ జన్మదిన వేడుకలు అంగ రంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని వారి నివాసంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. వారి మనవరాలు జీవితంలో ఎంతో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆకాంక్షించినట్లు అను మల్ల చంద్రమౌళి వరలక్ష్మి తెలిపారు.

## ప్రకటన

బైరి మల్లయ్య S/O బైరి గంగారెడ్డి R/o రామాజీపేట్, రాయికల్ మండలం, జగిత్యాల జిల్లా, తెలంగాణ అను నేను తెలియజేయునది ఏమనగా నాకు గల పాస్‌పోర్ట్‌లో ఇంటిపేరు బజారు అని ఉంది.కావున బైరి మల్లయ్య మరియు బజారు మల్లయ్య రెండు పేర్లు నావేనని తెలియజేస్తున్నాను.

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ప్రఫుల్ దేశాయి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ప్రఫుల్ దేశాయ్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు జనవరి 26తో మున్సిపాలిటీ పాలక వర్గం పదవి కాలం పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ నేపథ్యంలో జమ్మికుంట మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ తనకు జమ్మికుంటలోని ప్రధాన సమస్యలపై అవగాహన ఉన్నదని, స్థానిక అధికారులు, ఉద్యోగుల సహకారంతో సమస్యలు పరిష్కరించి జమ్మికుంటను మోడల్ మున్సిపాలిటీగా రూపొందించడానికి కృషి చేస్తానని తెలిపారు.



## అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. వంశీకృష్ణకు డాక్టరేట్

**సూర్య, హుజురాబాద్**

కిట్స్ కాలేజీలో మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఎస్. వంశీకృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా అందించింది. ఆయన ఆప్టిమైజేషన్ ఆఫ్ ప్రాసెస్ పెరామీటర్స్ ఫర్ 3డి ప్రింటింగ్ ఆఫ్ బయోచార్ ఇంటర్ లేడి బయో కాంపోజిట్ యూజింగ్ ఎఫ్డిఎం ప్రాసెస్ అనే అంశం పై చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. 2014 నుండి కిట్స్‌లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, పలు పరిశోధనా పత్రాలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. వంశీకృష్ణకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల సెక్రటరీ వి. సతీష్ కుమార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరయ్య, డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, డాక్టర్ జి. మల్లయ్యలు అభినందించారు.



## రేపు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కరీంనగర్ రాక

**సూర్య కరీంనగర్ టౌన్**

ఈనెల 29న బుధవారం హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని షాసాహబ్ మొహాల్ల, ఆమెర్ నగర్ లోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్‌లో, కరీంనగర్ పట్టణంతోపాటు, జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్‌ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.



## ఏఈఓను సన్మానించిన గ్రామ ప్రజలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

రైతులకు ఉత్తమ సేవలు అందించిన ఏఈఓ ముక్క మహేందర్ ను 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం బిజిగిరి షరీఫ్ గ్రామ రైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మహేందర్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

## - ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖకు 71, జిల్లా సంక్షేమ అధికారి 14, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 11, డీసీఎస్ఓ 9, ఉపాధి కల్పన శాఖకు 6, ఎంపీడీవో కోనరావుపేట, ఎస్డీసీకి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారికి 4, సర్వే శాఖకు 3, మెడికల్ కళాశాల, విద్యాశాఖ, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎంపీడీవో



తంగళ్లపల్లి కి రెండు చొప్పున, మైన్స్, నీటి పారుదల శాఖ, ఎల్ డీఎం, హ్యాండ్ లూము అండ్ టెక్స్టైల్స్, జిల్లా సహకార అధికారి, ఎస్పీ ఆఫీస్, డీఎస్సీ డీఓ, యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్, అటవీశాఖ, ఎంపీడీవో ఎల్లారెడ్డిపేట, చందుర్తి, బోయినపల్లికి ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి. మొత్తం 152 దరఖాస్తులు వచ్చాయి.

**- వృద్ధురాలి ఇబ్బందిపై కలెక్టర్ సత్వర స్పందన**

నడవలేక ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలి సమస్యపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తక్షణం స్పందించారు. ఆమెకు వీల్ చైర్ అందజేసి, ఇబ్బందిని దూరం చేశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన మేరుగు విజయ చాలా రోజులుగా నడవలేక ఇబ్బంది పడుతున్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చారు. తన దరఖాస్తును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అందజేయడంతో ఆయన వెంటనే స్పందించి వీల్ చైర్ ఇవ్వాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించగా, ఆయన విజయకు వీల్ చైర్ అందజేశారు. తన సమస్యను సత్వరమే పరిష్కరించి వీల్ చైర్ అందజేసిన కలెక్టర్ కు వృద్ధురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత త్వరగా సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి లో చేసే ఫిర్యాదులను వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మీకిరణ్ (రెవిన్యూ), ఇతర ఉన్నత అధికా రులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరి ంచారు.ప్రజావాణి కి మొత్తం 298 దరఖాస్తులు రాగా ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగర పాలిక సంస్థకు 45, కరీంనగర్ రూరల్



తహసీల్దార్ కార్యాలయానికి 18, కొత్తపెల్లి తహసీల్దార్ కార్యాలయానికి 13 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో లు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**భూమి సేకరించాలి..**

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతి మండలంలో కనీసం 10 ఎకరాల భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) ఆదేశించారు. ఇందుకు దేవాదాయ శాఖ భూములను పరిగణనలోకి తీసుకోవాలని మండల అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మీ లాగిన్ లో ఉన్న అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో ధ్రువీకరించి కలెక్టర్ కు పంపించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్.. మండలాధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ప్రజలు నమ్మవద్దు

## - ఇండ్లకు ముగ్గులు పోసి అప్పుల పాలు కాకండి - పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి

**సూర్య - మానకొండూర్ :**

ప్రభుత్వం మాటలు నమ్మి ఇండ్లకు ముగ్గులు పోసుకొని అప్పుల పలు కాకండి అని ప్రజలకు విజ్ఞప్తి చేసారు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలు,420 హామీలను ఎన్నికలో గెలిచక హామీ చేస్తా అని ప్రతి ఒక్కరినీ మోసం చేశారని బాలకిషన్ అన్నారు.ప్రభుత్వం ఏర్పడి 415 రోజులు అవుతుంది కానీ ఇప్పటి వరకు ఒక్క హామీని నెరవేర్చలేదని,మనకొండూర్ నియోజకవర్గంలో 39,000 ఇండ్లకు అర్హులు కలిగి ఉన్నారు,16,200 మంది రేషన్ కార్డులకు గాను మానకొండూర్ నియోజకవర్గంలో



40,000 దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని,ఉపాధి హామీ కూలీలకు 12000 ఇస్తా అని మోసం చేశారన్నారు.ఇప్పుడు మండలానికి 1 గ్రామాన్నీ పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం విడ్డురంగా ఉందని చెప్పారు.గ్రామానికి 4 గ్యారంటీలకు గాను ఒక్కక్క గ్యారంటీకి సుమారు 10 ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారని చెప్పారు. నియోజకవర్గనికి 3500 ఇండ్లు ప్రభుత్వం ప్రకటిస్తే, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 400 ఇండ్లు కట్టిన వాటికి బిల్లులు ఇప్పిస్తే మానకొండూరు నియోజకవర్గంలో పోటీచేయనని రసమయి సవాల్ విసిరారు. రైతు భరోసా రాత్రి 12 గంటలకు ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞాతికే వదిలి పెట్టున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు.రైతు చనిపోతే ఇన్సూరెన్స్ కింద 5 లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత,చరిత్ర కేసీఆర్ కె దక్కుతుందన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఉన్నప్పుడు 6 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, నియోజకవర్గ ప్రజలారా కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మకండి ప్రభుత్వం దగ్గర ఒక్క రూపాయి లేదన్నారు.అప్పుల బారిన పడకండి అని ప్రజల ను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయ కులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,గడ్డం నాగరాజు, రామంచ గోపాల్ రెడ్డి, శాతరాజు యాదగిరి, పిట్టల మధు,ఎరుకల శ్రీనివాస్,గుర్రం కిరణ్, తదితరులు, పాల్గొన్నారు.

# భార్య ఆత్మహత్యకు కారకుడైన భర్త రిమాండ్

**సూర్య, వీణవంక:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన నీల సాయికిరణ్ తన రెండవ భార్య రమ్య ఆత్మహత్య కారకుడైనందున ఏసిపి శ్రీనివాస్ జీ సిఫారసు మేరకు సోమవారం హుజురాబాద్ కోర్టు కు రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. వివరాలు ప్రకారం.... సాయి కిరణ్ తనకు భార్య ఉండగా మాదిగ కులానికి చెందిన మారుపాక రమ్య ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొద్ది కాలం తర్వాత నీవు కట్నం లేకుండా వచ్చావు, కట్నం తేవాలని శారీరకంగా, మానసికంగా వేధించినందున ఆదివారం అత్త వారింటిలోనే ఆత్మహత్య కు పాల్పడింది. మృతిరాలి బంధువులు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఏసిపి సిఫారసు మేరకు రిమాండ్ కు తరలించారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారు వరద కాలువ దగ్గరలో అనుమానాస్పద స్థితిలో ఓ మృత దేహం సోమవారం లభ్యమైనట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారంగా గుర్తుతెలియని ఆడ మనిషి శవం దాదాపు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుంది. మృతదేహాన్ని గుర్తు పట్టినవారు 8712670768 గంగాధర పోలీస్ స్టేషన్ 8331940542 లకు తెలియపరుచాలని అన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

హుజురాబాద్ మండలంలో సోమవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

**సింగాపూర్ శివారులో ఒకరు మృతి....**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్ ను ఢీకొన్న సంఘటనలో మండలంలోని మాందాడి పల్లి గ్రామానికి చెందిన మామిడాల రవీందర్ రెడ్డి (55) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.... సింగాపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హుజురాబాద్ మండలం మాందాడిపల్లి గ్రామానికి చెందిన మామిడాల రవీందర్ రెడ్డి (55) అనే వ్యక్తి శరీరం పై నుండి భారీ వాహనం వెళ్లడంతో శరీరం నుజ్జు నుజ్జు అయి ఆక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఈ విషయాన్ని రోడ్డు పై నుండి వెళ్లే వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని సంఘటనను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. కాగా హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు రవీందర్ రెడ్డి తన పొలంలో కూరగాయల నారు అలికేందుకు మానకొండూరు సమీపంలోని నర్సరీకి వెళ్లి కూరగాయల నారు సంచిలో వేసుకొని తిరిగి ఇంటికి వస్తుండగా మరికొద్ది దూరంలో ఇల్లు వస్తుందనే క్రమంలోనే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి తీవ్రగాయాలతో మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా రోదించారు.

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు...**



హుజురాబాద్ మండలం రాంపూర్ - జూపాక గ్రామాల మధ్య రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. రంగాపూర్ కు చెందిన మాడవేణి శ్రీనివాస్ మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరొక మోటార్ సైకిల్ వాహనం ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వెంటనే వారిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కరీంనగర్ పరేడ్ గ్రౌండ్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పారమిత స్కౌట్స్ ప్రదర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మంకమ్మతోటలోని పారమిత స్కౌట్స్, గైడ్స్ తమ అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ సంధర్భంగా అద్భుత ప్రదర్శన ఇచ్చిన పారమిత స్కౌట్స్, గైడ్స్ ని కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసా పత్రాలి చ్చి అభినందించారు. పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు అద్భుత ప్రదర్శన చే అందరిని ఆకట్టుకున్న స్కౌట్స్, గైడ్స్ ని ప్రత్యేకంగా అభినదించారు. పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, స్కౌట్స్ , గైడ్ కెప్టెన్ రజిత అభినందించారు.



# వినయంలో నక్క.. అవినీతిలో అనకొండ..

**- సునీల్ రావు, గంగుల, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

వినయంలో నక్క, అవినీతిలో అనకొండ, వికాసం విషయంలో విషపురుగు, అభివృద్ధికి ఆటంకం అయినా ఐకాన్ ఫారామూష్ మేక వన్నె పులి సునీల్ రావు అని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. ఇలాంటి ఘనత వున్న సునీల్ రావును ఆలింగనం చేసుకొని బండి బరితెగించారని విమర్శించారు.సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలకు సునీల్ రావుకు గంగులకు జరిగిన పంపకాలు వారి నోటి నుండే వినే అవకాశం కల్పించినందుకు సునీల్ రావు కు ధన్యవాదాలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మధ్యలో మ్యాచ్ ఫిక్సింగ్ ల సినిమా తెరమీదకి తెచ్చినందుకు కోటి కృతజ్ఞతలు అని తెలిపారు.కే ఎస్ఆర్( డిఎంఎఫ్1)సునీల్ రావు, గంగుల అవినీతి పంపకాలు, దోపిడి మ్యాచ్ ఫిక్సింగ్ కేఎస్ఆర్ -(2 సీక్వెల్) లో సునీల్ రావు, గంగుల, బండి సంజయ్ ల మ్యాచ్ ఫిక్సింగులు అని ఆరోపించారు. అనకొండ తోడేలు, నక్క మూడు కలిసి సహవాసం చేస్తే ఏం జరుగుతుందో, ఎలా పీక్కుతున్నాయో ఎన్ని పంచాయతీలు వస్తా యో అదే ఈ సినిమా ద్వారా బయటపడింద న్నారు. మున్సిపల్ కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ గారి బాధ్యతారహిత వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఒక రాష్ట్ర బీజేపీ శాఖ అధ్యక్షుడిగా పనిచేసి, రెండు సార్లు ఎంపీగా గెలిచిన వ్యక్తి మాట్లాడే మాటలా ఇవేనా అని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇండ్ల పథ కానికి ప్రధాని ఆవాస్ యోజన పేరు పెట్టాలని, కొత్త



రేషన్ కార్డులపై కాంగ్రెస్ ఫొటోలు పెట్టొద్దంటున్నారు. అలా అయితేనే కేంద్రం డబ్బులు మంజూరు చేస్తుందని లేకపోతే ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదంటున్నారు. బండి సంజయ్. ఇంత గౌరవప్రదమైన హోదాలో ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారి మాట్లాడతారా అని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. కనీసం ఒక్క రూపాయైనా రాష్ట్రానికి అదనంగా తెచ్చారా? ప్రజలు ఏ నమ్మకంతో అయితే గెలిపించారో దాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ విషయం మీద దృష్టిపెడితే బాగుంటుందనీ వెలిచాల రాజేందర్ రావు బండి సంజయ్‌కు హితవు పలికారు. బండి నిత్యం గ ఘీంకరించి వల్లించే దేశం, ధర్మం, దైవం, దేవాలయం, దీపం, ధూపం, ధార్మికం అని చెప్పే నీతి బోధన పాటించడం అంటే ఇదేనా అని ప్రశ్నించారు.

## మంద కృష్ణ సేవలకు పద్మశ్రీ అవార్డు

**- మంద కృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సమాజ హితం కోసం చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం హర్షణీయమని వక్తలు కొనియాడారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల శాఖ అధ్యక్షులు కుక్క రవీందర్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ తాను నమ్మిన సిద్ధాంతం కోసం.. ఎ. బీ. సీ. డీ వర్గీకరణ కోసం ఎం. ఆర్. పీ. ఎస్ ను ఏర్పాటు చేసి అలుపెరగని పోరాటం చేశారన్నారు. అలాగే సామాజిక అంశాల పైన, చిన్న పిల్లల గుండె ఆపరేషన్, వికలాంగుల, వృద్ధుల, వితంతుల పింఛన్ పెంపుదల కోసం పోరాటం చేశారన్నారు. సమాజ హితం కోసం మంద కృష్ణ చేసిన పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. పద్మ శ్రీ అవార్డు కు మంద కృష్ణ మాదిగ అన్నివిధాల అర్హుడని కొనియాడారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కుక్క రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మల్యాల రామచంద్ర గౌడ్, గడప కృష్ణమూర్తి, మచ్చగిరి రాము, మల్యాల తిరుపతి, బొమ్మగాని అనిల్ గౌడ్, నల్లవెల్లి శంకర్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, భూంపెల్లి రాజయ్య, పోతుల కుమార్, చిప్పకుర్తి శివ లింగం, మల్లారపు అరుణ్ కుమార్, జంగపల్లి అజయ్, చాట్ల రాయామల్లు, కుక్క సతీష్, దబ్బేట సంతోష్, మట్ట నర్సయ్య, సయ్యద్ ఎక్బాల్, ఆకుల బాపు, చిప్పకుర్తి సతీష్, సుంచు శ్రీనివాస్, జంగపెల్లి శ్రీనివాస్, కుక్క మహేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల డ్రైనేజీ నాణ్యత పై ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ నిధుల నుండి నిర్మించిన రోడ్లపై, డ్రైనేజీలపై పంచాయతీ రాజ్ శాఖ డిఈ, క్యూసి అధికారులకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యూసుఫ్ (లల్లు) ఫిర్యాదు చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన రెండు నెలలకే పూర్తిగా పాడైపోయిందని, దీంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నాణ్యతలేని పనిపై క్యూసి అధికారులు, పంచాయతీ అధికారులు పరిశీలించి పనిచేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదుగా పేర్కొన్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మండల కేంద్రంలో క్రీడా మైదానంకు స్థలంను కేటాయించాలి

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో క్రీడ మైదానం కోసం స్థలం ను కేటాయించాలని మండల యువకులు తహసిల్దార్ వినోద్‌కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చి మండల కేంద్రంలో విద్యార్థులు, క్రీడాకారులకు, యువకులు ఆటలు ఆడుకోవడానికి క్రీడ మైదానం లేదని, దాని కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. స్థలం కేటాయించేదాక ప్రతి నెల 27 తేదీన తహసిల్దారుకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ యువకులు సాయి ప్రసాద్, రత్నాకర్, సాయి కళ్యాణ్, రషీద్, సతీష్, ప్రమోద్, శివ, రాజ్ కుమార్, నిఖిల్, సాయి, రాజు తదితరులు ఉన్నారు.

## అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుంది

**- ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థలో నూతనంగా నియమించబడిన ఎక్జిక్యుటివ్ మేనేజ్మెంట్ ట్రైనీ (ఇ & ఏం), సిస్టమ్స్, ఐటీ ప్రోగ్రామర్, ఐఇడి విభాగాలకు చెందిన అభ్యర్థులకు ఇండక్షన్ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణలో 34 మందిలో ఇ & ఏం ట్రైనీలు 23 మంది, 7 గురు ఐటీ ప్రోగ్రామర్, ఐఇ 6 గురు మంది ట్రైనీలు పాల్గొన్నారు. వీరికి రెండు వారాల పాటు సింగరేణి సంస్థలోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. కొత్త తరం ఉద్యోగాలు మరియు అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని పోటీ ప్రపంచంలో ప్రతిభ, సామర్థ్యం, పని సంస్కృతులను పెంచుకుంటూ ముందుకు సాగాలని నిరంతరం నేర్చుకుంటూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఐఈడీ ఏజీఎం వెంకయ్య, నిమ్ డిజిఎం ఎస్డీఎం హుస్సైనీ, సిమ్టార్స్ డిజిఎం జీవీఎన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాం నగర్ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ పరిధిలోని శివరాం నగర్ అభివృద్ధి కమిటీని ఆదివారం రాత్రి ఎన్నుకున్నారు. గ్రామస్తులందరూ ఒక చోటికి చేరి గ్రామాభివృద్ధిపై చర్చించారు. అధ్యక్షులుగా రేవెల్లి సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా మైలారం శ్రీనివాస్,కోశాధికారిగా మహమ్మద్ రఫీలను ఎన్నుకున్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా అరుణ శ్రీ

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తి కావడంతో ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సోమవారం ఆయా మున్సిపాలిటీ కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమించారు. పెద్దపల్లి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ నియామకం అయ్యారు. ఈమేరకు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

## ఆదివాసి తోటి తెగ సంఘం జిల్లా కార్యదర్శిగా వీరయ్య

**సూర్య, హుజురాబాద్**



ఆదివాసి తోటి తెగ సంఘ జిల్లా కార్యదర్శిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన షాడమాకి వీరయ్య ను నియమిస్తున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర సెక్రెటరీ గుర్రాల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ఆరె మరాఠా సంఘం కార్యవర్గం ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఆరె మరాఠా సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. అధ్యక్షులుగా మొకిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అంగీరక శంకర్ ప్రసాద్, కార్యదర్శిగా మొకిలి శ్రీనివాస్, కోశాధికారిగా ఉపాసి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా తిప్పారపు హరికృష్ణ, గోజాగాని సునీల్, ఉపాసి నరేష్, మొకిలి రాజయ్య నియమితులు అయ్యారు. ఈ సమావేశంలో మొకిలి రాజేందర్, మొకిలి బిక్షపతి, మొకిలి అనిల్, మొకిలి సునీల్, ఉపాసి సురేందర్, ఉపాసి సురేష్, గోపిశెట్టి శ్రీనివాస్, రమేష్, నవీన్, మొకిలి మారుతి, మొగిలి రమ్య, నాగూర్ల గీత, అంగిరిక సుజాత, గోజాగాని హామిక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన పాఠశాలలోని విద్యార్థులకు తన మిత్రుడైన బన్నీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పట్టణానికి చెందిన అభినవ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలను స్నేహితులతో సరదాగా గడిపే కన్నా పేద విద్యార్థులకు సహాయం చేయాలని ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అభినవ్ తెలిపారు. మిత్రుడి పుట్టినరోజునా పేద విద్యార్థులకు అండగా నిలిచిన అభినవును పలువురు అభినందించారు.

## లద్నాపూర్ నిర్వాసితులకు ప్రమాదం పొంచి ఉంది...

**- వెంటనే ఖాళీ చేయాలి**
**- పూర్తిస్థాయిలో గృహాలతో పాటు నష్టపరిహారం చెల్లించాం**
**- ఆర్జీ-3 ఎస్టేట్ ఆఫీసర్ ఐలయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్-2 ప్రాజెక్టు విస్తరణ కొరకు రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులు వెంటనే గ్రామాన్ని ఖాళీ చేయాలని ఆర్జీ-3 ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య కోరారు. ఈ గ్రామంలో 104 ఎకరాల భూసేకరణ పూర్తి కాగా, దీనికి సంబంధించి 2015 సంవత్సరంలో ఇచ్చిన అవార్డు జరిగిందని తెలిపారు. దీని ప్రకారం సంబంధిత భూ సేకరణ అధికారి ద్వారా భూనిర్వాసితులకు చెల్లించిన రూ. 90 కోట్ల నష్టపరిహారం తో పాటు, 2020 సంవత్సరంలో ఆర్ అండ్ ఆర్ చట్ట ప్రకారం రావాల్సిన రూ.55 కోట్లు, గృహ నిర్మాణయో గ్యమైన ప్లాట్లను కూడా వారికి కేటాయించడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రాజెక్టు విస్తరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న బ్లాస్టింగ్, తదితర పనుల వలన సమీపంలో ఉన్న గృహాలకు ప్రమాదం పొంచి ఉన్నందున, అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం సంభవించిన భూప్రకంపనల వలన ఏర్పడిన పగుళ్లతో కూడా ప్రమాదం పొంచి ఉన్నందున సంబంధిత భూనిర్వాసితులు వెంటనే ఖాళీ చేయాల్సిందిగా వారు కోరారు.

## డోర్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఆవిష్కరించారు.

# ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం

## - 22 డిపోలు, బస్టాండ్ల ఆస్తులను లీజుకు ఇచ్చేందుకు యత్నం.

## - పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ రూట్లలో ఎలక్ట్రికల్, డీలక్స్ బస్సులు రీప్లేస్

## - ఆర్టీసీని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోంది

## - సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు రవాణా సంస్థ ఆస్తులైన డిపోలు, బస్టాండ్ల స్థలాలను ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు లీజుకు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సిపి ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి దుయ్యబట్టారు. సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం జరిగింది. వెంకటస్వామి మాట్లాడుతూ గతంలో పరిపాలించిన కాంగ్రెస్, తెలంగాణ ఆవిర్భావం తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వాలు మూడు విడతలుగా ఆర్టీసీ సంస్థ భూములను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడం జరిగిందని, నాలుగో విడతగా ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 22 డిపోలను, బస్టాండ్లను, ఖాళీస్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడానికి ప్రతిపాదనలు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. 22 బస్సు డిపోలకు చెందిన బస్టేషన్, వర్క్ షాపు, స్టాఫ్ క్వార్టర్లు, ఖాళీ స్థలాలకు సంబంధించి 66.3 ఎకరాల స్థలాన్ని ప్రైవేటుకు అప్పగించాలని చూడడం తగదు. ప్రభుత్వమే ఆర్టీసీ సంస్థ ఆద్వర్యంలో కాంప్లెక్స్ లు కట్టి తదనుగుణంగా నూతన నియామకాలు చేసి సంస్థ ఆస్తులను కాపాడి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాటల్లోనే....

ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థలో 58 వేల మంది కార్మికులు, ఉద్యోగులు ఉంటే అది నేటికీ 42 వేలకు పడిపోయిందని,10 వేల 500 బస్సులు ఉంటే అవి కూడా 9 వేలకు వచ్చాయని, అందులో కూడా ఇంకా కొన్ని చెడిపోయిన బస్సులు ఉన్నాయి. సంస్థలో కారుణ్య నియామకాలు తప్ప నూతన రిక్రూట్మెంట్ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులను తయారు చేసి ఆర్టీసీ సంస్థకు అప్పగించేందుకు ప్రైవేటు సంస్థలైన మెగా కు 500 బస్ , జేబీఎం కు 500 బస్ లను తయారుచేసి ఇవ్వాలని ఒప్పందం చేసుకోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పై రెండు సంస్థల నుండి గత నెల క్రితం ఆ బస్సులను ఆర్టీసీ సంస్థకు మెగా, జేబీఎం సంస్థలు అప్పగించాయి. రాష్ట్రవ్యాప్తంగా 344 ఎలక్ట్రిక్ బస్సులు అన్ని డిపోల్లోకి ఆర్టీసీ సంస్థ కేటాయించింది. హైదరాబాద్ వన్ డిపోకు 50, వరంగల్ 2డిపోకు 73, కరీంనగర్ టు డిపోకు 71, నిజామాబాద్ టు డిపోకు 50, హైదరాబాద్ కంటోన్మెంటు వంద కేటాయించింది. ఈ కేటాయించిన డిపోలలో ఉన్న బస్సులను ఉద్యోగస్తులను ఇతర డిపోలకు బదిలీ చేసి ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించి డిపోలను ప్రైవేట్ సంస్థ ఆధీనంలోకి కేటాయించింది. ఎలక్ట్రికల్ బస్సుల విస్తరణ మూలంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే మహాలక్ష్మి పథకానికి మంగళం పాడే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుంది. ఎలక్ట్రిక్ బస్సులైన సూపర్ లగ్జరీ,డీలక్స్ బస్సులలో మహాలక్ష్మి పథకం వర్తించదు. ప్రైవేట్ సంస్థల్లోని డిపోలకు కేవలం సూపర్ లగ్జరీ, డీలక్స్ ఎలక్ట్రికల్ బస్సులు మాత్రమే రాగా అందులో కండక్టర్ ఉండరు, మహాలక్ష్మి పథకం వర్తించదు. పల్లె వెలుగు బస్సులు నడిచే రూట్లలో ఎలక్ట్రిక్,డీలక్స్ బస్సులు నడుపుతున్నారు.ఎక్స్ ప్రెస్ బస్సులు నడిచే రూట్లలో కూడా డీలక్స్, సూపర్ లగ్జరీ, ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతున్నారు. అనేక రూట్లలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు. గతంలో కరీంనగర్-సిరిసిల్ల రూట్లలో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు నడిచేవి ఇప్పుడు డీలక్స్ మరియు ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు.కరీంనగర్ నుండి కామారెడ్డి రూట్ లలో మరియు కరీంనగర్- గోదావరిఖని, కరీంనగర్ - లక్సెట్ పేట్ - మంచిర్యాల పల్లె వెలుగు బస్సులు, ఎక్స్ ప్రెస్ బస్ లు నడిచేవి ఇప్పుడు ప్రైవేట్ హెయిర్ విత్ బస్సులతోపాటు ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు. పల్లె వెలుగులు అత్యధికంగా కరీంనగర్ టు డిపో, వరంగల్ టు డిపోల్లో ఉన్నాయి. అలాగే నిజామాబాద్ టు డిపోలో ఎక్స్ ప్రెస్ బస్సులు ఉన్నాయి. పై డిపోలలో ఉన్న డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ప్రక్కన పెట్టి ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు. ఎక్స్ ప్రెస్ లు నడిచే చాలా రూట్లలో ఎలక్రికల్ బస్సులను రీప్లేస్ చేశారు. నిజామాద్ %-%వరంగల్, కరీంనగర్ %-%కామారెడ్డి, వరంగల్-ములుగు %-%కాళేశ్వరం, వరంగల్ %-% ఖమ్మం, వరంగల్ %-%జెబిఎస్, కరీంనగర్ %-%జెబిఎస్, నిజామాబాద్ %-%జెబిఎస్ లలో ఎక్కువగా ఎక్స్ ప్రెస్ లు నడిచేవని ఇప్పుడు డీలక్స్ ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతున్నారు. పైలట్ ప్రాజెక్టు లుగా ఎంపిక చేసిన డిపోలలో




కరీంనగర్ టు డిపో కూడా ఉంది. అందులో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం కరీంనగర్ టు డిపో ను జెబీఎం సంస్థకు కేటాయించింది.ఇలా అనేక డిపోలలో ఉన్న పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్,డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ఇతర డిపోలలకు తరలించి వాటిని డిపోలలో పార్కింగ్ చేసి వృధాగా ఉంచుతున్నారు. వాటి నిర్వహణ జేబీఎం అనే సంస్థ నిర్వహిస్తోంది. ఇంకా 660 ఎలక్ట్రికల్ బస్సులు రావాల్సి ఉండగా వాటిని ఇదే పద్ధతిలో కేటాయించి ఆర్టీసిని నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రమాదం ఉంది. అనేక డిపోలలో ఉన్నటువంటి ఆర్టీసీ బస్సులను ఇతర డిపోలకు తరలించారు. అలాగే స్టాఫ్ ను కూడా ట్రాన్స్ ఫర్ చేశారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులు తమ దోపిడీకి గురవుతున్నారని, పని భారం ఎక్కువై అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆర్టీసీ డిపోల వద్ద పనిచేస్తున్న కూలీలను కార్గో సర్వీస్ ల్లో ఎగుమతి,దిగుమతి కోసం తీసుకున్న తర్వాతనే మిగతా వారిని రిక్రూట్మెంట్ చేసుకోవాలి. అందుకు విరుద్ధంగా ఆర్టీసీ సంస్థ ఉన్నది. అనేక సంవత్సరాలుగా డిపోల వద్ద కూలీలుగా పనిచేస్తున్న వారిని విస్మరించడం సరైంది కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2,3 వేల కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు తప్ప నూతన ఉద్యోగాలు కొనసాగలేదు. నూతన ఉద్యోగ నియామకాలు లేక ఉన్న ఉద్యోగులు 12 నుంచి 14 గంటల పనిభారంతో తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. నూతనంగా ఉద్యోగాల కోసం ఆర్టీసీ ఆస్తులను కాపాడుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరముందని వెంకటస్వామి అన్నారు.విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్ ,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బేకుమల్ల సమ్మయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బామండ్ల పెల్లి యుగేందర్,బోనగిరి మహేందర్,న్యాలపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణా మెడికల్ , సేల్స్ రిప్రజెంటేటీవ్స్ యూనియ న్(%మీ=ఖ% )సర్వ సభ్య సమావేశం సోమవారం భగత్ నగర్ లోని తమ సంఘ భవనంలో జరుపుకో వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర అధ్యక్షులు చీకోటి శ్రీధర్ ,రాష్ట్ర కార్యదర్శి గుండా శ్రీనివాస్ లు హాజరు కావడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు చీకోటి శ్రీధర్ మాట్లాడుతూ మెడికల్ %a% సేల్స్ రిప్రజెంటేటివ్స్ కొరకు ఏర్పాటు చేయబడిన 1976 సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ చట్టాన్ని పరిరక్షించాలని, ఫారం %ూ% లో ఫార్మా యాజమాన్యాలు నియామక పత్రాలు ఇవ్వాలని, మెడికల్ %a% సేల్స్ రిప్రజెంటేటివ్స్ కి చట్టబద్ధమైన పని విధానాలు రూపొందించాలని,కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఫార్మా యాజమాన్యలను శిక్షించాలని కోరారు.కొత్త లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, అలాగే అడ్డగోలుగా పెరుగుతున్న మందుల ధరలను తగ్గించాలని అలాగే మందులు మందుల పరికరాలపై %+ూ%ని పూర్తిగా ఎత్తివేయా లని, ఆన్లైన్లో మందుల అమ్మకాలని నిషేదించాలని, ఫార్మా రంగం లో అవినీతిని అరికట్టడానికి %ఖఖూఫీ% కోడ్ ని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ప్రభుత్వ రంగ ఫార్మా వాక్సిన్ కంపెనీ లను పునరిద్దరించాలని కోరారు.తరువాత సమావేశంలో సభకి హాజరైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కొండి వెంకటేశ్వర్లు , అంజయ్య మిరుపాల ఉపాధ్యక్షులు గా పూదరి హరీష్ , కొక్కుల శ్రవణ్ కుమార్ సహాయ కార్యదర్శులుగా పబ్బ నరేందర్, కాయితోజు మదన్ మోహన చారి,కోశాధికారిగా కాంతాల సంపత్ రెడ్డి, మిగతా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఐబీఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం అంశంపై వర్క్ షాప్...

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఎడ్యునేట్ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఐబీఎం కంపెనీ వారిచే స్కిల్ బిల్డ్ వర్క్ షాప్ ను ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్ అశ్విని కుమార్ మాట్లాడు తూ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం కి సంబంధించి అత్యాధుని క ప్రయోగశాలలు కల్పించబడ్డాయని సంతృప్తి ని వ్యక్తం చేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ టాస్క్ మరియు ఎడ్యునేట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట లోని కలువల శంకరయ్య కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ ఇరవై 25 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఎస్సీ కాలనీని సందర్శించగా శంకరయ్య అనారోగ్య పరిస్థితిని కాలనీవాసులు వివరించడంతో వారికి నిత్యావసర వస్తువులను అందజేసినట్లు దాసరి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల సంజీవ్, ఉదరి కుమార్, గర్రెపల్లి ప్రశాంత్, మాతంగి కుమార్, రాజు, సంజీవ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం నుంచి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్

### - 20 పోలీస్ జోన్స్ నుంచి 2500 మంది క్రీడాకారుల హాజరు

### - 12 క్రీడా వేదికలపై 29 క్రీడ అంశాల్లో పోటీలు

### - పోటీలను ప్రారంభించనున్న ఇంటలిజెన్స్ డిజిపి. జి శివధర్ రెడ్డి ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలు నేటి నుంచి నాలుగు రోజులపాటు కరీంనగర్ క్రీడా కేంద్రంగా జరగనున్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని 20 పోలీస్ జోన్స్ నుంచి 2500 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 12 క్రీడావేదికలపై 29 క్రీడ అంశాలలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ క్రీడా మైదానంలో ఈ పోటీలను డి జి పి ఇంటెలిజెన్స్ తెలంగాణ జి శివధర్ రెడ్డి ఐపీఎస్ ప్రారంభించనున్నారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలను కరీంనగర్లో ఏర్పాటు చేశారు. కరీంనగర్ లోని సి టి సి, హెడ్ క్వార్టర్స్, అంబేద్కర్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ , సిపిటిసి, కరీంనగర్ క్లబ్, జివిన్ అకాడమీ, అలుగునూర్ రోడ్, తదితర ప్రాంతాలలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. క్రీడాకారులకు ఫుట్బాల్, కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, స్విమ్మింగ్, వాటర్ స్పోర్ట్స్, షటిల్ బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, హాకీ, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, యోగ, తదితర 29 క్రీడాంశాలలో పోటీలను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఉదయం 8 గంటలకు పోటీల ముగింపు సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా డీజీపీ తెలంగాణ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ హాజరుకానున్నారు.

# మా ఇండ్లు మాకు కావాలి

## - కదం తొక్కిన జర్నలిస్టులు

**సూర్య, హుజురాబాద్**



ఏడాదికి పైగా తమ ఇండ్ల సమస్యను పరిష్కరించడంలో జరుగుతున్న తాత్సారాన్ని నిరసిస్తూ సోమవారం హుజురాబాద్ పట్టణంలో జర్నలిస్టులు కదం తొక్కారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నవాజ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ కో - కన్వీనర్ కాయిత రాములు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిస్టులుగా ఉన్న తమకు గత ప్రభుత్వం నివేశన స్థలాలను ఇవ్వడంతో తామంతా కేసి క్యాంపులో ఇళ్ల నిర్మాణం చేసుకున్నామని, కానీ దీనిని అడ్డుకోడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మా సమస్యను పరిష్కరించాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ పరిష్కారం కాలేదని అన్నారు. దశలవారీగా తమ సమస్య పరిష్కారం కోసం ఉద్యమిస్తామని అన్నారు. మొదట తహశీల్దార్ కు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేసి వినతిపత్రం అందించామని, తరువాత అంబేద్కర్ విగ్రహానికి, ఆర్డీవోకు, అఖిలపక్షంతో కలిసి ఆందోళన తీవ్రతరం చేస్తామని, చివరికి నిరాహార దీక్షలు, ఆమరణ దీక్షలు సైతం చేయడానికి వెనుకాడమని, సమాజానికి ఉపయోగపడే జర్నలిస్టుల సమస్యను తీర్చడంలో ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యం వహించడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ నిమ్మటూరి సాయి కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు టి. ఆంజనేయస్వామి, నరేందర్, భరణి, సునీల్, సత్యరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ప్రఫుల్ దేశాయి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయికి మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య, కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఆధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రాక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణా మెడికల్ , సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియ న్(%uమీ=ఖ% )సర్వ సభ్య సమావేశం సోమవారం భగత్ నగర్ లోని తమ సంఘ భవనంలో జరుపుకో వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు చీకోటి శ్రీధర్ ,రాష్ట్ర కార్యదర్శి గుండా శ్రీనివాస్ లు హాజరు కావడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చీకోటి శ్రీధర్ మాట్లాడుతూ మెడికల్ %ఽ% సేల్స్ రిప్రజెంటేటివ్స్ కొరకు ఏర్పాటు చేయబడిన 1976 సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ చట్టాన్ని పరిరక్షించాలని, ఫారం %అూ% లో ఫార్మా యాజమాన్యాలు నియామక పత్రాలు ఇవ్వాలని, మెడికల్ %ఽ% సేల్స్ రిప్రజెంటేటివ్స్ కి చట్టభద్ధమైన పని విధానాలు రూపొందించాలని,కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఫార్మా యాజమాన్యలను శిక్షించాలని కోరారు. కొత్త లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, అలాగే అడ్డగోలుగా పెరుగుతున్న మందుల ధరలను తగ్గించాలని అలాగే మందులు మందుల పరికరాలపై %+ూు%ని పూర్తిగా ఎత్తివేయా లని, ఆన్లైన్లో మందుల అమ్మకాలని నిషేదించాలని, ఫార్మా రంగం లో అవినీతిని అరికట్టడానికి %ఖజూవీూ% కోడ్ ని సమర్ధవంతంగా అమలు చేయాలనీ, ప్రభుత్వ రంగ ఫార్మా వాక్సిన్ కంపెనీ లను పునరిద్ధరించాలని కోరారు. తరువాత సమావేశంలో సభకి హాజరైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కొండి వెంకటేశ్వర్లు , అంజయ్య మిరుపాల ఉపాధ్యక్షులు గా పూదరి హరీష్ , కొక్కుల శ్రవణ్ కుమార్ సహాయ కార్యదర్శులుగా పబ్బ నరేందర్, కాయితోజు మదన్ మోహన చారీ,కోశాధికారిగా కాంతాల సంపత్ రెడ్డి, మిగతా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## ఆర్థిక భరోసా అందించిన గామ ఫౌండేషన్

**1సూర్య, చొప్పదండి**

గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా అందచేశారు. చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి ఆధ్వర్యంలో 130 కుటుంబాలకు 1000 రూపాయల చొప్పున పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పేరుమండ్ల గంగయ్య గౌడు,ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,సురేష్,రాకేష్,%వీజూ% అనుమల్ల రాజశేఖర్, దూసకైలాసపతి, ఎలిగేటి వెంకటేశం,సిరిపురం ఆంజనేయులు, వల్లాల సాయి కృష్ణ, ఇప్పనపల్లి రాజేశం, అనుమల్ల రమణ, సిరిపురం లింగమూర్తి, కళ్యాణం శ్రీనివాస్ వల్లాల వినయ్ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## చిదుర సురేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**




చిదుర సురేష్ జన్మదిన సందర్భంగా వైశ్య భవన్లో రక్తదాన శిబిరంలో 35 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, పెద్ది విద్యాసాగర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల మునీందర్, డాక్టర్ ఎం ఎల్ ఎన్ రెడ్డి, కొండ రాంబాబు, చింతల కిషన్ పటేల్, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్, బట్టు వినోద్, తుడుపునూరి కార్తీక్, ప్రసాద్ మెతుకు చైతన్య మాంగల్య సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సత్యనారాయణ చూపు సజీవం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల గ్రామానికి చెందిన అయిత సత్యనారాయణ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ నేత్రదానంపై అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు, కోడలు అయిత శివశంకర్ - రజితలకు, కూతురు అల్లుడు బెజగం ప్రగతి, మధుకు, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్, వంగల రమేష్, చిదురాల శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

### ఆర్థిక సహాయం అందజేత....

వాసవి క్లబ్ వీణవంకకు చెందిన పేద వాసవి క్లబ్ సభ్యుడు అయిత సత్యనారాయణ స్వర్గస్తులైన సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుల వారు పంపిన 25,000 రూపాయలు వీరి మహాప్రస్థానానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీయన్ తంగళ్ళపెల్లి రాజభాస్కర్ ఐపిసి, రీజియన్ 2 రీజియన్ చైర్ పర్సన్ వాసవీయన్ (ఎల్) అయిత రమాదేవి, జోన్ చైర్ పర్సన్ వాసవీయన్ రామిడి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, వీణవంక**



మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతి గర్వించదగ్గ విషయమని సోమవారం వీణవంక అధ్యక్షుడు మోరె అరుణ్ ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచి, బాణాసం చాలు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణకు పద్మ శ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి అంబాల మదనయ్య, కండ మహేందర్, జిల్లా నాయకులు పర్లపెల్లి తిరుపతి, మార్మల ప్రభు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మహంకాళి శ్రీనివాస్, మోరె సారయ్య, మాజీ సర్పంచ్ అంబాల నర్సయ్య, మిడిదొడ్డి రవి, వడ్డేపల్లి కొమురయ్య, వంతడుపుల సమ్మయ్య, కోరుకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య, వీణవంక**



ఆదివారం నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన భారతమాత మహా హారతి ప్రోగ్రాంలో టపాసులు పేలిన సమయంలో ప్రమాదవశాత్తు అగ్గి మెరుపులు హుస్సేన్ సాగర్ లో ఉన్న రెండు బోట్లకు అంటుకొని మంటల్లో చిక్కుకున్నాయి. ఈ ఘటనలో హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన ప్రణీత్, సునీల్ గాయపడ్డారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబాలకు తన పూర్తి సహకారం అందిస్తానని, ఎల్లప్పుడూ వారి కోసం నిలుస్తానని హామీ ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకాంక్షించారు.

## నిరుపేద యువకుడికి జైపూర్ కృత్రిమ కాలు అమరిక

**- ఆలయ పౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్**

**సూర్య, జమ్మికుంట రూరల్**



మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి మార్గదర్శకత్వంలో ఏర్పాటైన ఆలయ ఫౌండేషన్ పేద ప్రజలకు అండగా నిలిచి విస్తృత సేవలు అందిస్తుందని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ అన్నారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు బుర్ర అరుణ్ గౌడ్ (22) ప్రమాదవశాత్తు తన ఎడమకాలు కోల్పోయి ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహావీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అమర్చారు. వారి కుటుంబ సభ్యులు నరహరి ఐఏఎస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ రెండో దశ 2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణం కోసం మంగళవారం ఎన్టీపీసీ జ్యోతి నగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సీపీ భద్రతారమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మొత్తం 785 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో ఏసీపీ స్థాయి అధికారులు ఐదుగురు, సీఐ లు 25 మంది, ఎస్ఐ లు 48, మహిళా ఎస్సై లు13, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్లు 58, కానిస్టేబుళ్లు 393, మహిళా కానిస్టేబుళ్లు145, హోంగార్డ్స్ 62, మహిళా హోంగార్డ్లు 35 మంది ఉన్నట్లు చెప్పారు. సమావేశం ప్రాంతం, దయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డీసీపీ, ఏసిపి లు ఇంచార్జ్ లుగా భారీ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పికప్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశంలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ముఖ్యంగా సమావేశం ప్రాంతంలో సెక్టర్ ల వారిగా ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, సమావేశం కు హాజరు అయ్యే ప్రతి ఒక్కరి భద్రత మన బాధ్యత అనే విషయాన్ని మరువకూడదని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ చేతన, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు తోపాటు కమిషనరేట్ పరిధిలోని పలువురు ఏసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు, బందోబస్త్‌కు హాజరైన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడండి

## - లేకుంటే మానవ, జీవరాశుల మనుగడకే ప్రమాదం
## - ప్రజల అభ్యంతరాలను అర్థం చేసుకొని ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి
## - దహగామ ఉమామహేశ్వర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే పవర్ స్టేషన్ల ద్వారా పర్యావరణం పూర్తి స్థాయిలో దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రముఖ పర్యావరణ కార్యకర్త దహగామ ఉమామహేశ్వర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని ఎవరు కూడా అడ్డుకోవడం జరగదని, కానీ ఆ అభివృద్ధి పేరిట విధ్వంసం సృష్టిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పర్యావరణ పరంగా రామ గుండం పారిశ్రామిక ప్రాంత పరిధిలోని 1,000 చదరపు కిలోమీటర్ల నుండి 2,000 చదరపు కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న సామాన్య ప్రజలు నిత్యం జబ్బుల బారిన ఎందుకు పడుతున్నారని ప్రశ్నించారు. క్యాన్సర్ జబ్బులు, గుండె సంబంధిత రోగాలు, అబార్షన్లు, గర్భకోశ వ్యాధులు, హృదయ కోశ వ్యాధులు, మూత్రశయ, కిడ్నీ సంబంధిత వ్యాధులు, పక్షవాతం, నరాల వ్యాధులు, చర్మవ్యాధుల కారణంగా అకాల మరణాలు ఏందుకు సంభవిస్తున్నాయి అనే విషయాలను ప్రజలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మనిషి జీవించడానికి వీలులేని వాతావరణ పరిస్థితులు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నాయని, అర్థంకాని, అంతు చిక్కని రోగాలతో ఇక్కడి ప్రజలు మృత్యువాతపడడాన్ని చూస్తుంటే బాధగా ఉందని, రోగాల వల్ల కష్టాలు, ఆర్థికంగా నష్టపోయి మరణించే వారి సంఖ్య యావత్ భారతదేశంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం మొదటి స్థానంలో ఉండడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వాతావరణ కాలుష్యం ఎటువంటి ప్రమాదకర పరిస్థితిలో ఉందో సామాన్య ప్రజలకు తెలియదని, అధికారులు చెప్పేటువంటి లెక్కలు పూర్తిగా అబద్ధమని, ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ రంగ సంస్థలుగా మారి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని చూడడం సరికాదని అన్నారు. ఇక్కడ నివసిస్తున్న ప్రజలు సకాలంలో స్పందించకుంటే జరిగేది సంక్షోభం, దారుణం, ఘోరం, విలయం, ప్రళయం... అనే విషయాలను తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాస్త్ర సాంకేతిక ఆధారాలు థర్మోడైనమిక్స్, విద్యుత్ భౌతిక శాస్త్రం తోబాటు రాజ్యాంగ చట్టాలను, సామాజిక ఆర్థిక, అభివృద్ధి నియమాలను ఉల్లంఘించి ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ, పర్యావరణ విధ్వాంసాన్ని సృష్టిస్తున్న చర్యలను ప్రజలు అడ్డుకోవాలని ఉమామహేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల అభ్యంతరాలను అర్థం చేసుకొని అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో న్యాయవాది పందిళ్ళ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో ఘనంగా గ్రీన్ డే వేడుకలు

**సూర్య-రాయికల్**

రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో "గ్రీన్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ గ్రీన్ డ్రెస్ ధరించి చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం పిల్లలలో పర్యావరణ స్పృహను పెంపొందించడం, వారిలో బాధ్యతాయుత భావాన్ని కలిగించడం, ఆకర్షణీయమైన కార్యకలాపాలు, ఇంటరాక్టివ్ సెషన్‌ల ద్వారా చిన్న అభ్యాసకులు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వారి దైనందిన జీవితంలో పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలు పచ్చటి టీ షర్టులు ధరించి, పచ్చని అమెజాన్ అడవిలా కనిపించారు. వారి టిఫిన్‌లలో ఆకుపచ్చ చిరుతిళ్లు తిన్నారు. కలరింగ్ సెషన్‌లో పిల్లలు క్యాప్సికమ్, పుచ్చకాయ, కప్ప, గ్రీన్ డైనోసార్ మరియు గొంగళి పురుగు చిత్రాలకు రంగులు వేసి, గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు ఆనందించడమే కాకుండా పర్యావరణంపై లోతైన అవగాహన మరియు ప్రశంసలను కూడా పెంచుకున్నారు. పచ్చదనం అత్యంత స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడే పర్యావరణ స్పృహ కలిగిన వ్యక్తుల తరాన్ని రూపొందించడంలో కీలకమైనది వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, షారు సంజన, శృతి, రజిత, హిందూజా, శ్రీజ, మనీషా, స్రవంతి, అపర్ణ ,మమత తదితరులు పాల్గొన్నారు.

### కొడిమ్యాల వాసికి
# ఉత్తమ అధికారి అవార్డు

**సూర్య కొడిమ్యాల**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలో తహశీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న దయ్య సుజాత రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ అధికారి గా అవార్డు కు ఎంపిక అయ్యారు. దీంతో గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా ఉత్తమ అధికారి అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తహశీల్దార్ సుజాత విధులను సక్రమంగా నిర్వహిస్తారని ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి విధులను నిర్వహిస్తున్నారు తన పరిధిలో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ఉద్యోగం పట్ల అంకిత భావంతో పనిచేస్తారని ఇలాంటి అధికారులు నా స్వంత నియోజక వర్గం వేములవాడ లో ఉండటం వేములవాడ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుజాత ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు,మండల అధికారులు,ప్రజాప్రతినిధులు,తహశీల్దార్ సుజాత ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుజాత మాట్లాడుతూ జిల్లా ఉత్తమ అధికారి అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది దీంతో భవిష్యత్తు లొ మరింత ఉత్సాహం తొ ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులను నిర్వహిస్తామని తెలిపారు. తహశీల్దార్ సుజాత గతంలో కొడిమ్యాల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహించారు. తహశీల్దార్ సుజాత ది జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని దబ్బుతిమ్మయ్యపల్లి (గ్రామం పుట్టిన ఊరు తల్లి గారిది) అమ్మమ్మది కొడిమ్యాల దీంతో దబ్బుతిమ్మయ్యపల్లి గ్రామం తో పాటు కొడిమ్యాల మండలం లోని ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏకీకృత పెన్షన్ స్కీం(యుపిఎస్) అమలు చేయాలని కమాన్ పూర్ తహశీల్దార్ వాసంతికి ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. నిర్దేశించిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ వైపు వెళ్లకుండా సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియుటిఎస్ కమాన్పూర్ మండల అధ్యక్షులు గసిగం టి రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మెరుగు రాజమౌళి, మండల అసోసియేట్ అధ్యక్షులు సూదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సతీష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంద సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్‌గా విష్ణువర్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్‌గా విష్ణువర్ధన్ సెంటినరీ కాలనీ మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాలుసు విష్ణువర్ధన్ నియమిస్తూ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుత ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి కొండగట్టు జేఎన్టీయూ కళాశాలకు బదిలీ అయ్యారు. విష్ణువర్ధన్ హైదరాబాద్ జేఎన్టీయూ నుండి మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు బదిలీపై వస్తున్నారు.

# నేడు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

## - లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటుకం శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటుకం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేకుర్తి కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి అపరేషన్లు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని, ఆపరేషన్ అనంతరం ఉచితంగా మందులు, కళ్ళద్దాలు పంపిణీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఆపరేషన్ చేయించుకునే వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ లతో పాటు ఆసుపత్రిలో ఉండడానికి కావాల్సిన సదుపాయాలు సమ కూర్చుకోవాలని సూచించారు. వివరాలకు 9866336080 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# ఉన్నత చదువులకు క్రీడలు ప్రామాణికం

## - డి.ఎస్.పి చంద్రశేఖర్

**సూర్య సిరిసిల్ల టౌన్**

అఖిల భారత విద్యార్థి పరిషత్ సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ 2025 సంవత్సర క్రీడలను సోమవారం నిర్వహించారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేలో భారత్ లో భాగంగా విద్యార్థుల కు కబడ్డీ,కోకో పోటీలను నిర్వహిం చారు.ఇట్టి ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఎస్.పి చంద్రశేఖర్ హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు మొబైల్ ఫోన్లను వదిలిపెట్టి క్రీడా మైదానాల వైపు పరుగెత్తాలని అన్నారు.శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని రాబోయే రోజుల్లో ఉన్నత చదువులకు ఉద్యోగ అవకాశాలకు క్రీడలు ఒక ప్రామాణికం కానుందని చంద్రశేఖర్ తెలిపారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయిం చారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మసోత్సవాలు ఘనం గా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం వాహనదారులకు ఉచిత కంటి పరీక్షలు చేయించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయగా సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దములు,ఆపరేషన్లు చేయుటకు నిర్ణయించా రు. ప్రతి వాహనదారుడు కంటి పరీక్షలు చేయించుకో వాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు.

# వీర్నపల్లి మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

## - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షులు గద్దరాశి భగవంతం అధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పద్మ శ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉప కులాలకు 59 కులాలకు వర్గీకరణ కొసం ముప్పై సం రాలుగా పోరాటం చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ అవార్డు అందించారన్నారు.